www.quicktodaynews.com

# క్విక్ టుడే

QUICK TODAY DAILY

తెలుగు దిన పత్రిక

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

క్విక్ టుడే తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : TELANGANA ANDHRAPRADESH | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 148 | ఆదివారం, ఫిబ్రవరి 18 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8



## అంతరిక్ష రంగంలో ఇస్రో మరోచరిత్ర

### ఇన్సాట్-3 డీఎస్ ఉపగ్రహం ప్రయోగం

# సక్సెస్

**శ్రీహరికోట,క్విక్ టుడే :** భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. శనివారం వాతావరణ ఉపగ్రహమైన ఇన్ శాట్-3డీఎస్ ను మోసుకెళ్లే జీఎస్ఎల్వీ-ఎఫ్ 14 ఉపగ్రహ వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. తిరుపతి జిల్లాలోని శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి శనివారం సాయంత్ర ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించారు. గతంలో ప్రయోగించిన ఇన్ శాట్-3డీ, ఇన్ శాట్-3డీఆర్ ఉపగ్రహాలకు కొనసాగింపుగానే ఈ ఇన్ శాట్-3డీఎస్ ని పంపుతున్నట్లు ఇస్రో వెల్లడించింది. శనివారం మరో సరికొత్త ప్రయోగానికి ఇస్రో శ్రీకారం చుట్టింది. ఇప్పటికే చంద్రయాన్ సిరీస్ లో ప్రయోగం చేసి.. చివరకు విజయం సాధించిన సంగతి తెలిసిందే. అలాగే సూర్యుడిపై కూడా ప్రయోగం చేసింది. అలానే తరచూ వివిధ పరిశోధనల నిమిత్తం ఇస్రో ఉపగ్రహాల ప్రయోగిస్తుంది. అలానే విదేశాలకు చెందిన ఉపగ్రహాలను కూడా మన ఇస్రో సంస్థ విజయవంతంగా ప్రయోగించింది. ఇప్పటికే విపత్తులు, వాతావరణంలో జరిగే మార్పులు, సముద్రంపై పరిశోధనలు చేసేందుకు ఇన్ శాట్ సిరీస్ లో ఉపగ్రహాలను పంపింది. తాజాగా ఇన్ శాట్-3డీఎస్ అనే మరో ఉపగ్రహాన్ని నింగిలోకి పంపింది. జీఎస్ఎల్వీ-ఎఫ్14 వాహన నౌక ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు. వాతావరణం మెరుగుపర్చడానికి, భూమి, సముద్రం ఉపరితలాలను పర్యవేక్షించడానికి

మిగతా 2లో...

## ప్రాజెక్టు నిర్మాణంలో

# ఇన్‌స్పెక్షన్ కరువు

### అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



**హైదరాబాద్,క్విక్ టుడే :** తెలంగాణ అసెంబ్లీలో కాళేశ్వరం, అన్నారం, మేడిగడ్డ సహా ఇతర ప్రాజెక్టులపై ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి శ్వేతపత్రం విడుదల చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభ్యులు, రాష్ట్ర ప్రజలకు వివరించారు. అన్నారం బ్యారేజీలో శుక్రవారం నుంచి లీకులు మొదలయ్యాయని ఆరోపించారు మంత్రి ఉత్తమ్. ప్రాజెక్టు నిర్మాణం తర్వాత కనీసం ఇన్స్‌ఫెక్షన్ కూడా లేకుండా ప్రారంభించారని మండిపడ్డారు. అన్నారం, మేడిగడ్డ ప్రాజెక్టుల్లో అస్సలు నీరు నింపొద్దని %చీణూూా% రిపోర్టు ఇచ్చినట్లు మంత్రి ఉత్తమ్ చెప్పారు. కాళేశ్వరం , దాని అనుసంధానంగా నిర్మించిన ప్రాజెక్టులో డిజైన్, నిర్మాణంలో లోపం ఉన్నట్లు విజిలెన్స్ రిపోర్టు బయటపెట్టిందన్నారు మంత్రి ఉత్తమ్. కాగ్ రిపోర్ట్ ఆధారంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేసినా.. ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వలేకపోయారన్నారు మంత్రి ఉత్తమ్. శ్రీశైలం జలాశయాలు ఏపీకి తరలించేలా అప్పటి సీఎం కేసీఆర్ సహకరించారని ఆరోపించారు.

మిగతా 2లో...

## తెలంగాణ ఇచ్చింది

# మేమే..

- తెలంగాణ తెచ్చింది మేమే
- ప్రాజెక్టులల్లో తప్పులపై హరీష్ రావు క్షమాపణ చెప్పాలి
- తప్పుల్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్,క్విక్ టుడే :** తెలంగాణ రాష్ట్రంలో నిర్మించిన ప్రాజెక్టులపై అసెంబ్లీలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్వేతపత్రం విడుదల చేయగా.. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మేడిగడ్డపై కాగ్ ఇచ్చిన నివేదికపై చర్చ పెడితే.. కాంగ్రెస్ కు సెల్ఫ్ గోల్ అవుతుందన్నారు.రాష్ట్రంలో ప్రాజెక్టుల విషయం జరిగిన తప్పులను ఇప్పటికైనా

మిగతా 2లో...



## శ్వేతపత్రం

# సత్యదూరం

- శ్వేతపత్రమంతా తప్పుల తడక
- మంత్రి ఉత్తమ్ చెప్పినవన్నీ అబద్ధాలే
- కేఆర్ఎంబీ గెజిట్ ను వ్యతిరేకించాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్,క్విక్ టుడే :** శ్వేతపత్రమంతా తప్పుల తడకగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. కాళేశ్వరం, రాష్ట్రంలో ఇతర ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వగా.. దానిపై హరీష్ రావు మాట్లాడుతూ.. ఆయన చెప్పినవన్నీ అబద్ధాలేనని ఆరోపించారు. శ్వేత పత్రంలో అన్నీ తప్పులే ఉన్నాయన్నారు. రూ.775 కోట్ల వ్యయంతో మిడ్ మానేరు, ఎల్లంపల్లి ప్రాజెక్టులను తామే పూర్తి చేశామన్నారు. అలాగే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పై కూడా తాము కేంద్రానికి ఫిర్యాదు చేశామని హరీష్ రావు సభలో సభ్యులకు తెలిపారు.

మిగతా 2లో...

## కాళేశ్వరం విచారణకు

# సిట్టింగ్ జడ్జి అవసరం

### అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,క్విక్ టుడే :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి రంగానికి సంబంధించి అసెంబ్లీలో శ్వేతపత్రం సమర్పించింది. శనివారం ఉదయం సభ ప్రారంభం కాగానే నీటిపారుదల శాఖపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్వేతపత్రాన్ని విడుదల చేశారు. మంత్రి తన ప్రసంగంలో మేడిగడ్డ ప్రాజెక్టుపై ఆందోళనలను ఎత్తిచూపారు. ప్రాజెక్టుల పరిస్థితిని వివరించే సంక్షిప్త వీడియోను అసెంబ్లీలో పంచుకున్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీతో చర్చలు కొనసాగుతున్నాయని, ఎన్‌డీఎస్ఏ నివేదికను సభకు సమర్పించారని మంత్రి ఉత్తమ్ ఉద్ఘాటించారు. ప్రాజెక్ట్ అనంతర తనిఖీలు లేకపోవడాన్ని మంత్రి ఉత్తమ్ ఎత్తి చూపారు , కాగ్ నివేదిక ఆధారంగా జవాబుదారీ చర్యలను అమలు చేస్తామని ఉద్ఘాటించారు. అయితే ఈ నేపథ్యంలోనే అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి శ్రీధర్ బాబు మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు.

మిగతా 2లో...

## పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు

# ఈసీ గ్రీన్ సిగ్నల్

- ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడి
- అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్న ఎన్నికల ప్రధాన అధికారి
- ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో 50% పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్




**న్యూఢిల్లీ,క్విక్ టుడే :** త్వరలో దేశ వ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక ఎన్నికలపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికలు నిర్వహించేందుకు సర్వం సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. పార్లమెంట్ అలాగే ఆయా రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు.

మిగతా 2లో...

## మేము ఎవరికి

# వ్యతిరేకం కాదు

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,క్విక్ టుడే :** మేము మాట ఇచ్చాము ఆ మాట ప్రకారం నిర్ణయం తీసుకున్నాం అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కులగణననీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు అందరికీ ధన్యవాదాలు.. మేము ఎవరికి వ్యతిరేకం కాదు.. అన్ని పార్టీల అభిప్రాయాలు తీసుకున్నామని ఆయన చెప్పారు. బడుగు బలహీన వర్గాలు సామాజిక, రాజకీయ, ఉద్యోగాల్లో ఎదగాలని మా ప్రభుత్వ ఆకాంక్ష.. మాజీ బీసీ వెల్ఫేర్ మినిస్టర్ నిన్న బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో అనేక సార్లు సభను తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరించారు.. ఆ మాజీ మంత్రి తీర్మానంపై అనుమానం వ్యక్తం చేయడం శోచనీయం అని పొన్నం ప్రభాకర్ అన్నారు.ఆ మాజీ మంత్రికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే 10 సంవత్సరాల్లో మీ గొంతు ఎందుకు మాట్లాడలేకపోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సకల జనుల సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదు? మీరు ఎప్పుడైనా

మిగతా 2లో...

# కులగణనపై తలాతోక లేని తీర్మానం



### సీఎం రేవంత్‌పై కవిత ఫైర్

**హైదరాబాద్,క్విక్ టుడే :** ఇటీవల కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా కులగణనను చేస్తామని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ అంశంపై పలు అనుమానాలను లెవనెత్తుతూ బీఆర్ఎస్ పార్టీ మండిపడింది. తాజాగా ఎమ్మెల్సీ కవిత కులగణనపై మరోసారి మీడియాతో మాట్లాడారు. తలాతోక లేని తీర్మానాన్ని ఆమోదించి కులగణనను ఏ విధంగా చేస్తారని కవిత ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీసీ కులగణన ఎప్పటిలోగా పూర్తి చేస్తారు ? ఎలా చేస్తారు ? ఏ సంస్థ ద్వారా కులగణన చేయిస్తారు ? బడ్జెట్ లో అందుకు కేటాయించిన నిధులెంతా ? కులగణన లక్ష్యాలేంటి ? అన్న అంశాలపై ప్రభుత్వం తీర్మానంలో స్పష్టత ఇవ్వలేదని ఎండగట్టారు. కులగణన

మిగతా 2లో...

## భారత్ జోడో యాత్రకు తాత్కాలిక

# బ్రేక్



**న్యూఢిల్లీ,క్విక్ టుడే :** కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీచేపట్టిన భారత్ జోడో యాత్రకు తాత్కాలిక బ్రేక్ పడింది. హుటాహుటిన ఆయన తన సొంత నియోజకవర్గం కేరళలోని వయనాడ్‌కు బయల్దేరి వెళ్లారు. దీంతో ఆదివారం 3 గంటల వరకు యాత్ర వాయిదా పడింది. రాహుల్ యాత్ర ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో కొనసాగుతోంది. శుక్రవారమే భారత్ జోడో యాత్ర యూపీ లోకి ప్రవేశించింది. ఈనెల 21 వరకు ఉత్తరప్రదేశ్‌లో యాత్ర కొనసాగనుంది. అయితే శనివారం వారణాసిలో యాత్ర కొనసాగుతుండగా..

మిగతా 2లో...

(మొదటి పేజీ తరువాయి)

# అంతరిక్ష రంగంలో ఇస్రో మరోచరిత్ర

రూపొందించారు.ఇన్ శాట్-3డీఎస్ సుమారు 2,275 కిలోల బరువు ఉంటుంది. ఇందులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పేలోడ్లు ఉన్నాయి. ఈ పేలోడ్లు వాతావరణ అంచనా, విపత్తు హెచ్చరికలు, భూమి, సముద్ర ఉపరితలాలపై పరిశోధన చేసి..సమాచారాన్ని పంపించనుంది. ప్రస్తుతం కక్ష్యలోని ఇన్ శాట్-3డీ, ఇన్ శాట్-3డీఆర్ ఉపగ్రహాలతో కలిసి ఇది పనిచేయనుంది. శనివారం సాయంత్రం 5.30 గంటలకు ఈ ఉపగ్రహ ప్రయోగాన్ని ఇస్రో చేపట్టింది. ఈ ప్రయోగం మొదలైన 20 నిమిషాల తరువాత జియో సింక్రనస్ ట్రాన్స్ ఫర్ ఆర్బిట్ లో శాటి లైట్ ను ప్రవేశ పెడతారు. అనంతరం దశల వారీగా రెండు రోజుల పాటు కక్ష్యను మారుస్తారు. కాగా ఇస్రో చేపట్టిన ఇన్సాట్-3 డీఎస్ ఉపగ్రహాన్ని ప్రయోగం విజయవంతం అయిన సందర్భంగ కేంద్రమంత్రి జితేంద్రసింగ్ ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోది ప్రోత్సాహంతోనే ఇస్రో వరుస విజయాలు సాధిస్తోంది అన్నారు. భారత శాస్త్రవేత్తలు ప్రతిభ, సామర్థ్యం పనిచేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వం వారికి అనుకూలంగ లేకపోవడంతో పురోగతి సాధించలేకపోయింది అన్నారు. ప్రైవేట్ మార్గాలతో పెరుగుతున్న పెట్టుబడులే కాక అమెరిక, రష్యా వంటి దేశాలకు ఉపగ్రహాలను అందించడంతో ఆదాయం పెరుగుతుందన్నారు. 2019లో కేవలం ఒక స్పేస్ స్టార్టప్ నుంచి ఇప్పుడు 190 కంపెనీలకు పెరిగాయని పేర్కొన్నారు. దాదాపు రూ. 1000 కోట్ల ప్రైవేటు పెట్టుబడులను ఇస్రో పొందుతుందని తెలిపారు. ఇతర దేశాల శాటిలైట్లను ప్రయోగించి రూ. 4,000 కోట్లకు పైగా ఇస్రో సంపాదించినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు.2025లో అంతరిక్షంలోకి పంపేందుకు రోబోలు సిద్ధంగా ఉన్నాట్లు తెలిపారు. 2047లో ప్రతిష్టాత్మకమైన 'డీప్ సీ మిషన్'ను హిమాలయ, సముద్రయాన్ వంటి మిషన్ల ద్వారా హిందూ మహాసముద్రం నుంచి ఖనిజాలను వెలికితీసే ప్రణాళికల చేపట్లే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు.

# తెలంగాణ ఇచ్చింది మేమే..

ఒప్పుకుని హరీష్ రావు క్షణాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పని చెప్పి.. తప్పుల్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఏ దేవుడు చెప్పాడో గానీ.. కేసీఆర్ మేడిగడ్డ దగ్గరే ప్రాజెక్టును కట్టాలని చెప్పారని, ఇంజనీర్ల కమిటీ తమ్మడిహట్టి వద్దే ప్రాజెక్టు నిర్మించాలని చెప్పిందన్నారు.కేసీఆర్ %--% హరీష్ కలిసి తెలంగాణకు తీరని ద్రోహం చేశారని దుయ్యబట్టారు. తెలంగాణ ఇచ్చింది మేమే, తెలంగాణ తెచ్చింది మేమే.. పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు సమయంలో కేసీఆర్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ నెమలికే నాట్యం నేర్పినట్లు మాట్లాడుతున్నారని అన్నారు.

# శ్వేతపత్రం సత్యదూరం

కేఆర్ఎంబీ గెజిట్ నోటిఫికేషన్ ను గతంలోనే తాము వ్యతిరేకించామన్నారు. అన్నీ అసత్యాలే చెప్పి.. గత ప్రభుత్వంపై బురదచల్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఇది వైట్ పేపర్ కాదు.. ఫాల్స్ పేపర్ అని హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. ఇది చాలా పెద్ద మేటర్ అని.. ఇరిగేషన్ పై పూర్తిగా చర్చించేందుకు కనీసం 2 గంటల సమయమైనా కావాలన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సభను తప్పుదోవ పట్టించే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ అనుభవించిన కరువు బాధలను, నీళ్ల గోసలను, అంతులేని వివక్షను, అడ్డులేని దోపిడీని చూసి ఆగ్రహించి పాటరాయని కవి. గళమెత్తని గాయకుడు లేడు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. నీటిపారుదల శాఖపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడుతూ పలు పాటలను గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నీటి గోస గురించి కవులు రాసిన పాటలను హరీశ్‌రావు సభ ముందుంచారు. ప్రజా యుద్ధనౌక గద్దర్, అందెశ్రీ, కవి జయరాజు రాసిన పాటలను గుర్తు చేశారు హరీశ్‌రావు.

## పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ గ్రీన్ సిగ్నల్

దేశ వ్యాప్తంగా చేయాల్సిన ఏర్పాట్లన్నీ పూర్తి చేసినట్లు రాజీవ్ కుమార్ చెప్పుకొచ్చారు.ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో 50% పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. 22,685 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. 300 పోలింగ్ స్టేషన్లు వికలాంగుల కోసం ఏర్పాటు చేసినట్లు రాజీవ్ కుమార్ చెప్పుకొచ్చారు. వచ్చే నెలలోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఏప్రిల్‌లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి మే నెలలో రిజల్ట్స్ ప్రకటించే అవకాశం ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే దేశ వ్యాప్తంగా ఆయా పార్టీలు ఎన్నికలకు సన్నద్ధమవుతున్నాయి. ఓ వైపు ఎన్డీఏ.. ఇంకోవైపు ఇండియా కూటమి ఎన్నికల్లో గెలుపు కోసం ప్రణాళికలు రచిస్తున్నాయి. తాజాగా దేశ రాజధాని ఢిల్లీ వేదికగా కమలనాథులు సమావేశమయ్యారు. 2024 ఎన్నికల్లో 400 సీట్లు గెలుపొందడం కోసం ఏం చేయాలన్నదానిపై మేథోమదనం చేస్తున్నారు. ఇప్పటికే మోడీ పార్లమెంట్‌లో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమికి 400 సీట్లు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఇంకోవైపు విపక్ష పార్టీలు కూడా ఇండియా కూటమిగా ఏర్పడ్డారు. కానీ.. వారిలో ఐక్యత లోపించింది. ఎవరికి వారే యమునా తీరు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. తృణమూల్ కాంగ్రెస్, ఆప్, సమాజ్‌వాదీ పార్టీలు కూటమిలో ఉన్న కూడా సొంతంగా బరిలోకి దిగుతున్నారు. దీంతో బీజేపీని ఎదుర్కొనేందుకు ఏర్పడ్డ కూటమి కాస్తా బలహీనపడింది. ఇండియా కూటమిలోని అనైక్యతను క్యాష్ చేసుకునేందుకు కమలనాథులు వ్యూహాలు రచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇండియా కూటమి ఎలా ముందుకు సాగుతుందో వేచి చూడాలి.ఇక కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర అంటూ దేశ వ్యాప్తంగా తిరుగుతున్నారు. ఈ యాత్ర కాంగ్రెస్‌కు ఎంత మైలేజ్ ఇస్తుందో వేచి చూడాలి.

## కాళేశ్వరం విచారణకు సిట్టింగ్ జడ్జి అవసరం

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిట్టింగ్ జడ్జిని కాళేశ్వరం విచారణకు ఇవ్వాలని హైకోర్టు ను కోరామని ఆయన వెల్లడించారు. జడ్జి లు తక్కువ ఉన్నారు అని హైకోర్టు నుంచి రిప్లై వచ్చిందని, మళ్ళీ లేఖ రాస్తామని ఆయన పేర్కొన్నారు. మా మ్యానిఫెస్టోలో జ్యూడిషియల్ విచారణ అని స్పష్టం చేసామని, సీబీఐ విచారణ కేంద్రం చేస్తా అంటే మేము వద్దు అన్నామని ఆయన పేర్కొన్నారు. సీబీఐ ఒకటే కాదు వాళ్ళు చేయాలనుకుంటే %జుణ, జుంజ% ఉందని, వాటితో విచారణ చేస్తే బీఆరెస్, బీజేపీ ఒకటవ్వవతారు అన్న అనుమానం మాకు ఉందన్నారు. కాగ్ నివేదిక మీద కూడా విచారణ జరిపిస్తామని, గతంలో సిట్టింగ్ జడ్జి చేత పలు విచారణలు జరిగాయి, సిట్టింగ్ జడ్జి ని ఎపుడు ఇవ్వలేదు అన్న వాదనలు అవాస్తవమన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంటే కాళేశ్వరం మీద విచారణ జరిపించే వాళ్ళు %శా%సిట్టింగ్ జడ్జి ని ఇచ్చే వాళ్ళు విచారణకు అని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి అసెంబ్లీ లాబీలో చిట్ చాట్ నిర్వహించారు. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మిషన్ భగీరథ ఫెయిల్యూర్ స్కీమ్ అని, గ్రౌండ్‌లో సర్వే చేయకుండా వేల కోట్లు ఖర్చు పెట్టి స్కీమ్ స్టార్ట్ చేశారన్నారు. ఊర్లలో మిషన్ భగీరథ నీళ్లు రాక పోవడం, అవి క్లీన్ గా లేకపోవడంతో పబ్లిక్ మినరల్ వాటర్ తాగుతున్నారని, మిషన్ భగీరథ ఓపెనింగ్ పైలాన్ నా నియోజకవర్గంలో చౌటప్పల్‌లో హరీష్ ఓపెన్ చేశారన్నారు. 3 రోజుల కు ఒక సారి చౌటప్పల్ లో నీళ్లు వస్తున్నాయి అవి క్లీన్ గా ఉండటం లేదని, మునుగోడు, దేవరకొండ కు సాగు నీరు ఇవ్వాలని సీఎం కి వినతి పత్రం ఇస్తామన్నారు. డిండి ప్రాజెక్టు కోసం ఎదుల రిజర్వాయర్ నుంచి నీళ్లు తీసుక రావడం కోసం ప్లాన్ రెడీ చేసామని, మునుగోడు, దేవరకొండ లో 3.60 లక్షల ఎకరాల కు నీళ్లు వస్తాయని ఆయన అన్నారు.

## భారత్ జోడో యాత్రకు తాత్కాలిక బ్రేక్

వయనాడ్ నుంచి వచ్చిన సమాచారం మేరకు యాత్రను తాత్కాలికంగా వాయిదా వేశారు. వయనాడ్‌లో ఏనుగు దాడిలో మృతి చెందిన కుటుంబాన్ని రాహుల్ పరామర్శించనున్నారు. ఇందుకోసం రాహుల్ వారణాసి నుంచి వయనాడ్‌కు బయల్దేరి వెళ్లారు. అటవీ శాఖకు చెందిన ఎకో-టూరిజం గైడ్ ఇటీవల ఏనుగు దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. అతడు కోజికోడ్ మెడికల్ కాలేజీలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచాడు.
దీంతో ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు రాహుల్ వయనాడ్ వెళ్లారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' ట్విట్టర్‌లో తెలియజేశారు. రాహుల్ గాంధీ అత్యవసరంగా వయనాడ్‌లో వెళ్తున్నారని.. భారత్ జోడో న్యాయ్ యాత్ర ఫిబ్రవరి 18న మధ్యాహ్నం 3 గంటలకు తిరిగి ప్రారంభమవుతుందని వెల్లడించారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర అన్ని రాష్ట్రాల్లో ఉత్సాహంగా సాగుతోంది. కార్యకర్తలను, ప్రజలను కలుసుకుని ఉత్తేజాన్ని నింపుతున్నారు. వచ్చే నెలలో ఈ యాత్ర ముగియనుంది.

# మేము ఎవరికి వ్యతిరేకం కాదు

మీరు ఎప్పుడైనా మీ పార్టీ ఇంటర్నల్ మీటింగ్ లో అడిగారా?.. నిన్న సలహాలు సూచనలు ఇవ్వమంటే.. ఎంత సేపు విమర్శలు చేసే ఆలోచనతో పోతున్నారు.. అనుమానాలు పక్కన పెట్టి ఇప్పటికే కుల గణన జరిపిన అయా రాష్ట్రాల నుంచి తెలుసుకోవాలి అని ఆయన చెప్పుకొచ్చారు. జనగణన సర్వే 100 శాతం ప్రయోజనం జరిగే విధంగా ముందుకు పోతాం.. నిధుల కొరత లేదు.. ఎలాంటి అనుమానం అవసరం లేదు.. మురళీదర్ రావు కమిషన్ లో విద్యార్థి దశగా ఉన్నప్పటి నుండే దీనిపై ఉద్యమించాం.. పార్లమెంట్ లో బిల్లు ఆమోదం పొందే వరకు మేము ఉన్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.ఇక, కులగణన 1931లో చేసిన తరువాత 2011లో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో జరిగింది అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. ఆ తరువాత ఇప్పుడే కుల గణన జరుగుతుంది.. భవిష్యత్ లో ఫిబ్రవరి 16 మరో చారిత్రాత్మక ఘట్టం.. మా పార్టీ నాయకత్వం అన్ని రకాలుగా సహకరించారు.. మేధావులు ఎవరైనా సలహాలు సూచనలు చెప్పాలి.. ఇది కాంగ్రెస్ పార్టీ నిర్ణయం అమలు చేసి తీరుతాం.. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు అమలు చేశాం.. ఇది కూడా నా డిపార్ట్మెంట్ పరిధిలో కులగణన తీర్మానాన్ని ప్రవేశపెట్టాం అని ఆయన చెప్పారు. బలహీన వర్గాలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తామని.. ఎంబీసీ కోసం గత ప్రభుత్వం వెయ్యి కోట్లు ఇచ్చి రూపాయి కూడా విడుదల చేయలేదు.. మున్నరు కాపు, ముదిరాజ్, యాదవ్, పద్మశాలిలకి ప్రత్యేక సంస్థ ఉండడానికి కృషి చేస్తాం.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఒక్కోటి చేస్తామన్నారు. సర్కార్ వచ్చి 70 రోజులు కాలేదు.. ఎవరు ఆందోళన చెందవద్దు.. సకల జనుల సర్వే రిపోర్ట్ సభ ముందుంచాలని పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కాగా తెలంగాణ శాసనసభ శుక్రవారం ఓ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. జనాభా దామాషా ప్రకారం తమ వాటా తమకు కల్పించాలంటూ బీసీ వర్గాలు దశాబ్దాలుగా చేస్తున్న డిమాండ్ల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల వేళ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చెప్పినట్లు 'ఎంత జనాభాకు.. అంత వాటా' విధానానికి కట్టుబడిన తెలంగాణలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టాలని ప్రభుత్వం తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని ప్రజలందరి వాస్తవ స్థితిగతులు, వారి వివరాలను శాస్త్రీయంగా సేకరించేందుకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాల ప్రణాళికలను రూపొందించడానికి వీలుగా ఈ కులగణనను చేపట్టనున్నారు. భారత రాజ్యాంగంలోని 15(4), 16(4) (5) ప్రకారం బీసీలకు విద్య- ఉద్యోగాల్లో కల్పించిన రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయటానికి ఇది అత్యంత అవసరం. ఇప్పటి వరకు తెలంగాణలో ఏ కులాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో ఏ మేరకు ప్రాతినిథ్యం ఉంది? ఏయే కులాలు వివక్షకు గురవుతున్నాయి? ఆయా కులాల్లోని అసమానతలు ఏ స్థాయిలో ఉన్నాయి? వంటి అంశాలు కులగణనతో స్పష్టంగా తెలుస్తాయి. ఇవన్నీ తెలియాలంటే.. ముందుగా కులాల వారీగా జనాభా, వారి వివరాలు తెలియాలి.మన రాజ్యాంగం పంచాయతీ రాజ్, మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లు అమలు కావాలంటే.. వార్డు మొదలు మండలం, మున్సిపాలిటీ వరకు అక్కడ జనాభా ఎంత? అందులో బీసీ జనాభా ఎంతో తెలియాలి. ఒకవేళ అక్కడ బీసీ జనాభా ఎక్కువ ఉంటే.. ఆ సీట్లను బీసీలకు కేటాయిస్తారు. కానీ.. చట్టబద్ధమైన కులగణన వివరాలు లేకపోవటంతో ప్రస్తుతం లాటరీ పద్ధతిలో బీసీలకు స్థానాలు కేటాయిస్తున్నారు. ఏ గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను బీసీలకు కేటాయించాలి? ఏ మేరకు ఇవ్వాలనేదానిపై పలు కోర్టు కేసులూ నడుస్తున్నాయి. సమగ్ర బీసీ కులగణన జరిగితే.. ఈ తలనొప్పులన్నీ శాశ్వతంగా తప్పిపోతాయి. 1992లో వచ్చిన మండల్ కమిషన్ కేసులో సందర్భంగా సుప్రీంకోర్టు 11 మంది జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం.. బీసీ కులాల ఆర్థిక, సామాజిక ప్రగతిని పరిశీలించి, వారిలో అభివృద్ధి చెందిన కులాలను బీసీ జాబితా నుంచి తొలగించాలని తీర్పు చెప్పింది. అది అమలు కావాలంటే.. కులాల వారీ జనాభా, ఆయా కులాల్లోని ఉద్యోగుల వాటా, విద్యావంతుల శాతం వంటి లెక్కలు తేలాలి. కనుక కులగణన అవసరమే. రిజర్వేషన్ల కేసులు సుప్రీంకోర్టు, హైకోర్టు ముందుకు వచ్చిన ప్రతిసారీ స్పష్టమైన కులగణన చేయాలంటూ ఆయా కోర్టులు కేంద్రానికి ఆదేశాలు ఇస్తూనే వచ్చాయి. ఇక.. 1992 మండల్ కేసు, 2006లో కేంద్ర విద్యాసంస్థల్లో రిజర్వేషన్లపై పెట్టిన కేసు, 2010లో పంచాయతీరాజ్ రిజర్వేషన్ల కేసు ఇలా పలు కేసుల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు బీసీ కులాల లెక్కలు తేల్చాలని పేర్కొంది. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు ఉన్నా.. కేవలం ఎస్సీ, ఎస్టీలకు కులగణన జరుగుతోంది. దీనివల్ల వారు తమ జనాభాకు అనుగుణంగా అన్ని రంగాల్లో రిజర్వేషన్లు పొందుతున్నారు. అటు.. కేంద్రంలో, రాష్ట్రాల్లో ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి వారికోసం బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయి. కానీ.. బీసీల విషయంలో ఇది జరగటం లేదు. బీసీ జనాభా లెక్కలు బయటికొస్తే.. బీసీలకు ఆ వెసులుబాటు లభిస్తుంది. 1971 నాటి అనంతరామన్ కమిషన్, 1989 నాటి మండల్ కమిషన్ నివేదికల ఆధారంగా ఇన్నాళ్లుగా మనం బీసీలకు విద్య, ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వస్తుండగా, గత 30 ఏళ్లలో బీసీల్లో వచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రగతి మీద సాధికారమైన లెక్కలేవీ లేవు. కనుక తాజా బీసీ గణన ఈ లోటును తీరుస్తుంది. దీనివల్ల అభివృద్ధి చెందిన బీసీ కులాలను జాబితా నుంచి తొలగించి, వెనకబడిన బీసీ కులాలకు న్యాయం చేయవచ్చు.

## ప్రాజెక్టు నిర్మాణంలో ఇన్స్‌ఫెక్షన్ కరువు

ఆర్డీఎస్‌పై గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అక్కడి రైతులకు సాగునీరు అందడంలేదన్నారు. కృష్ణాజలాలను ఏపీకి తాకట్టు పెట్టి దక్షిణ తెలంగాణకు అన్యాయం చేశారని విమర్శించారు. మిడ్ మానేరు, ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీరు ఇచ్చి కాళేశ్వరం అని చెప్పారని వెల్లడించారు మంత్రి ఉత్తమ్. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఉపయోగం ఎంతో తెలియదు కానీ..ప్రతియేటా కరెంట్ బిల్లు మాత్రం 10వేల కోట్లు ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ శాఖ ప్రాజెక్టుల కోసం 84వేల కోట్ల అప్పు తెచ్చారన్నారు మంత్రి ఉత్తమ్. 'గత ప్రభుత్వం చేసిన ప్రతి రూపాయికి వచ్చే ప్రయోజనం 52 పైసలే.. కాంట్రాక్టర్లకు రూ.వేల కోట్లు లబ్ధి చేకూర్చినట్లు కాగ్ నివేదికలో చెప్పిందన్నారు మంత్రి ఉత్తమ్.

## కులగణనపై తలాతోక లేని తీర్మానం

అలాగే, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీ సబ్ ప్లాన్ కు కూడా చట్టబద్ధత కల్పించాలని, బీసీలకు ఏటా రూ. 20 వేల కోట్లు కేటాయించాలి సూచించారు. అందరికీ ఆరాధ్య దైవమైన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సబ్ ప్లాన్ కు అతీగతీ లేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉన్నట్లు కనిపించడం లేదన్నారు. కౌన్సిల్ లో తాము ప్రశ్నిస్తే కూడా మంత్రులు జవాబు చెప్పలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి బీసీ వ్యతిరేక చరిత్ర అని మండిపడ్డారు.

## గ్రామీణ క్రీడోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**గుండాల, క్విక్ టుడే :** గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోత్కూరు పాత స్థాయి తాలూకా గ్రామీణ క్రీడోత్సవాలను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. జాతీయ జెండా ఎగురవేసి, విద్యార్థుల యొక్క గౌరవ వందనం సేకరించారు. ఈ క్రీడాల ప్రారంభోత్సవంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక, నృత్యాలు, అందరిని అలరించాయి. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ఈ క్రీడోత్సవాలు విద్యార్థులకు ఎంతో విలువైన జీవిత పాఠాలు నేర్పుతాయన్నారు. జీవితంలో గెలుపు ఓటములు సహజమన్నారు. ఇప్పుడు ఒత్తిడితో కూడుకున్న చదువులో క్రీడలు శరీర దారుఢ్యానికి తోడ్పడతాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు చాలా దోహదపడతాయన్నారు.

### నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో

## మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్



**బోడుప్పల్, క్విక్ టుడే :** బోడుప్పల్ నారాయణ పాఠశాలలో ఘనంగా మాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ ను నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంగ్లీష్ ప్రొఫెసర్ డా. కిరణ్ కుమార్ నారాయణ విద్యాసంస్థల జిఎం గోపాల్ రెడ్డి, ఎన్ జి జోన్ బాల పరమేశ్వర్, ఆర్ఎన్2 హెడ్ శివరంజని, మహేశ్వరి కోఆర్డినేటర్స్ ఆజాద్, లక్ష్మీ భవాని ,నూర్జహాన్, ఎన్ జి జోన్ ప్రధానోపాధ్యాయులు సత్యవాణి, పర్వీన్ , సరిత అగర్వాల్, శారద తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. మాస్టర్ ఓరేటర్స్ పోటీలలో నారాయణ సంస్థల పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. పిల్లలలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి భాషను అభివృద్ధి చేయడానికి ఈ ప్రోగ్రాం ఎంతగానో ఉపయోగపడుతుంది. ఎందుకు ఈ నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి అంటే చిన్నప్పటినుండి పిల్లలలో వివిధ శాఖలకు సంబంధించిన నాలెడ్జ్ వారి వద్ద ఉంటుంది. కానీ వారి టాలెంట్ ను బయటికి తీసుకురావడానికి ఈ ప్రోగ్రాం ఎంతగానో దోహదపడుతుంది అని వక్తలు తెలిపారు.విద్యార్థినీ, విద్యార్థులు నృత్యాలతో, ప్రసంగాలతో అందరినీ అలరించారు. ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులను ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో టేబుల్ టెన్నిస్ అభివృద్ధికి కృషి చేస్తా

**-టేబుల్ టెన్నిస్ జిల్లా అధ్యక్షునిగా అబ్బగోని రమేష్ గౌడ్ ఎన్నిక**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 17 (క్విక్ టుడే) :**
క్రికెట్ ప్లేయర్ గా తనకు ఆ టలంటే ఎంతో ఇష్టమని, జిల్లాలో టేబుల్ టెన్నిస్ అభివృద్ధి కోసం కృషి చేస్తానని టేబుల్ టెన్నిస్ నూతన అధ్యక్షుడు, నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ వెల్లడించారు. నల్లగొండ జిల్లా టెబుల్ టెన్నిస్ నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటి ఉద్యోగుల సంక్షేమ సంఘ భవనంలో ఎన్నుకున్నారు. 2024 నుండి 2029 వరకు 4 సంఎల పాటు ను కొనసాగే టేబుల్ టెన్నిస్ కార్యవర్గ జిల్లా అధ్యక్షులుగా - నల్లగొండ మున్సిపల్ వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, జనరల్ సెక్రెటరీగా %ఖ.ఎ.నా% ఆనంద్ బాబా, ట్రెజరర్ గా ఎల్.సత్తి రెడ్డి, ఉపాధ్యక్షులుగా సయ్యద్ జాఫర్, నర్సింహా రెడ్డి, ఎన్.వెంకటయ్య, భరత్, జాయింట్ సెక్రటరీ లుగా ఘురాం, ఎం.కిరణ్ కుమార్, డి.రవిశంకర్, ఎ.శ్రీదేవి, జి. శ్రీదేవిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎం. విజయ, బి. శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీధర్ రెడ్డి, గురు, వీరయ్య, సురేశ్, సీహెచ్ సోనియా, పి. కృష్ణవేణి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రమేష్ గౌడ్ ను శాలువాలు, మెమోంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యవర్గ ఎన్నిక డీఎస్ఏ అబ్జర్వల్ గా మహ్మద్ నజీర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోయినపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 17 (క్విక్ టుడే)**





తెలంగాణ జాతిపిత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదినాన్ని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలోఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, పెద్ద ఎత్తున విచ్చేసిన నాయకులు కార్యకర్తలు మధ్యన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు విముక్తిని ప్రసాదించి తెలంగాణ తీసుకుని వచ్చిన జాతిపిత, తెలంగాణ గాంధీ కేసీఆర్ అని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ చావు అంచుల్లో కి పోయి కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణ తెచ్చిన ఘనత కెసిఆర్ దే. గత పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి కావించారని, నల్లగొండ నియోజక వర్గానికి 1400 కోట్లతో అభివృద్ధి పనులకు మంజూరు చేశారని గుర్తు చేశారు. వారి హయాంలో రైతాంగం ఎంతో సంతోషంగా ఉన్నారని, వ్యవసాయంలో,నిరంతర విద్యుత్తు, మిషన్ కాకతీయ రైతుబంధు, రైతుభీమా, లాంటి పతకాలతో, కాలేశ్వరం లాంటి ప్రాజెక్టులతో రాష్ట్రం సస్యశ్యామలంగా మారి వ్యవసాయం లో దేశంలోనే నెంబర్ వన్ స్థానానికి ఎదిగిందని కాంగ్రెస్ పార్టీ మోసపు మాటలతో అధికారంలోకి వచ్చి ప్రజా వ్యతిరేక పనులు చేస్తుందన్నారు. ఇంకా ఈ వేడుకలలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్, కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి,..మాజీ ఆర్వో మాలే శరణ్యారెడ్డి, బక్కపిచ్చయ్య, ఫ్లోర్ లీడర్ అభిమన్య శ్రీనివాస్, కౌన్సిలర్ లు మారగోని గణేష్, వట్టిపల్లి శ్రీనివాస్, నారబోయిన బిక్షం, బకరం వెంకన్న, కాంచనపల్లి రవీందర్ రావు, లోడంగి గోవర్ధన్, జమాల్ ఖాద్రి, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, ఎల్ వి కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస రెడ్డి, నల్లగొండ మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి, పట్టణ కార్యదర్శి సంధినేని జనార్దన్ రావు కందుల లక్ష్మయ్య, మండల కార్యదర్శులు వనపర్తి నాగేశ్వర్ రావు బడుపుల శంకర్, కోన జానయ్య ఖాసీం మహిళా నాయకులు మామిడి పద్మ, యాట జయప్రదరెడ్డి, గాలి రాధిక, కంచర్ల విజయ, విద్యారినాయకుడు నాగార్జున..తదితరులు ఉన్నారు.

**గుత్తా సుఖేందర్ రెడ్డి కార్యాలయంలో..**

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా జడ్పి చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, జడ్పి వైస్ చైర్మన్ పెద్దులు, కనగల్ జడ్పిటిసి చిట్ల వెంకటేశం, గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, బి ఆర్ యస్ సీనియర్ నేతలు, యామ దయాకర్, ఐతగోని స్వామి గౌడ్ , హరికృష్ణ, వెంకటేశ్వర రావు, హన్ను బాయి, తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా రామలింగేశ్వరుడి కల్యాణ మహోత్సవం

**-శివనామస్మరణతో మార్మోగిన చెరువుగట్టు ఆలయ పరిసరాలు**

**-శేష వస్త్రాలు సమర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**-ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు**





**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (క్విక్ టుడే) :** ప్రజలు పాడి పంటలతో, సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆకాంక్షించారు. శనివారం ఆయన నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం, చెరువుగట్టు శ్రీ జడల రామలింగేశ్వర స్వామి కల్యాణోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చెరువు గట్టు గ్రామంలోని శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం తెల్లవారు జామున కల్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ప్రధాన ఆలయం నుంచి స్వామి, అమ్మవార్లను నంది వాహనంపై మంగళవాయిద్యాలు, భజనల నడుమ కల్యాణ మండపం వద్దకు తీసుకువచ్చారు. వేద పండితులు వేదమంత్రోచ్చరణల నడుమ కల్యాణ తంతు జరిపించారు. స్వామి వారికి మంత్రి శేష వస్త్రాలు సమర్పించారు. స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం పుష్ప దంపతులుప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు స్వామి వారికి సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాబోయే మూడు నెలల్లో బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేస్తామని అన్నారు. మొదటి విడతలో 60 వేల ఎకరాలకు నీటి విడుదల చేస్తామని, అదే రోజు సీఎం రేవంత్ రెడ్డిచే సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. చెరువుగట్టుకు రెండో ఘాట్ రోడ్డుతోపాటు భక్తులు నిద్రించేందుకు మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రాబోయే కాలంలో బ్రాహ్మణ వెల్లంల, ఎస్ఎల్ బీసీ, డిండి ప్రాజెక్టులు పూర్తి చేస్తామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యలు పరిష్కరించి పేదల గుండెల్లో ఉంటామని అన్నారు. భక్తులకు ఏర్పాట్లు విషయంలో ఎలాంటి లోపాలు ఉండొద్దని మంత్రి అధికారులను ఆదేశించారు. మొక్కులు సమర్పించేందుకు భక్తులకు అనుమతించాలని తెలిపారు. స్వామి వారి ఉత్సవాలు తిలకించేందుకు భక్తులకు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనాలను పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపేసి గట్టుపైకి రావాలని, పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారని అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. చెరువుగట్టు ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ కల్యాణోత్సవంలో మునిసిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ డి ఓ రవి, డి ఎస్ పి శివరాం రెడ్డి. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. నవీన్, వేద పండితులు బ్రహ్మశ్రీ అల్లవరపు సుబ్రమణ్య దీక్షాతావదాని, శివశ్రీ డాక్టర్ పి. నీలకంఠ శివాచార్య, ప్రధాన అర్చకులు డాక్టర్ పి. రామలింగేశ్వర శర్మ, ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, పలు జిల్లాల నుంచి దాదాపు లక్ష మంది భక్తులు తరలివచ్చి స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు.

## నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ కు గిరిజన సంప్రదాయంలో సన్మానం

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (క్విక్ టుడే) :** నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీగా రాములు నాయక్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా, ఆల్ ఇండియా బంజారా సంఘం నాయకులు అడిషనల్ ఎస్పీ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ కి సంప్రదాయ పద్ధతి లో తలపాగా చుట్టి, శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఏ ఒక్కరికి కుల సమస్యలు ఉన్నా,



అందరి సమక్షంలో న్యాయం జరిగేలా పరిష్కరిస్తానని అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ హామీ ఇవ్వడంతో, పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా గిరిజన అధ్యక్షులు ఆంగోతు ప్రవీణ్ నాయక్, నల్లగొండ జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు కేలావత్ నగేష్ నాయక్, లీగల్ అడ్వైజర్ రమావత్ నాగార్జున నాయక్, జగన్ నాయక్ ( ఎస్ బి ఐ ), కొర్ర అమరసింగ్ నాయక్, మాజీ సర్పంచ్ నరసింహ నాయక్, ఆంగోతు లచ్చు నాయక్ ( రిటైర్డ్ ఎస్ ఐ), హేమ నాయక్, సురక్ష హాస్పిటల్ లాలూ నాయక్, కరెంట్ డిపార్ట్మెంట్ వెంకటేశ్వర్లు నాయక్, రవి నాయక్, బాల్సన్ నాయక్, లింగా నాయక్ (ఆర్ టి సి), సుక్కో నాయక్, రామ్ సింగ్ నాయక్, ఆంగోతు విజయ్ నాయక్ , భీమ్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎంఈఎఫ్ నూతన జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు కు సన్మానం

**-ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17. (క్విక్ టుడే) :** ఎంఈఎఫ్ నూతన జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు ను,ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు కు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో సంఘం అభివృద్ధికై తోడ్పడాలని కోరారు. మందకృష్ణ మాదిగ చేపట్టిన నిరుపేద ప్రజల కోసం కృషిచేసిన ఉద్యమాలు, గుండె ఆపరేషన్లు, ఆరోగ్యశ్రీ, వితంతుల పింఛన్, వికలాంగుల హక్కులకై పోరాటం చేసిన గొప్ప నేత అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు ప్రజల పక్షాన నిలబడి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని ఆకాంక్షించారు. ఎం ఇ ఎఫ్ నూతన జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు మాదిగ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం, ఎంఈఎఫ్ ఉద్యోగ సంఘానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల పక్షాన మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నడుచుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్,విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంగూరి సునీల్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ చింతపల్లి నవీన్ కుమార్, నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జ్ పగడాల శివతేజ, రాష్ట్ర కమిటీ సభ్యులు పెరిక చిట్టి, గంట సుమన్, కట్టెల యాదగిరి, కట్టెల మహేశ్వర్, సుమిత్, రమేష్, మహిళా నాయకురాలు దివి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వేడుకలలో మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించినటువంటి గొప్ప నేత కేసిఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా గత 9 సంవత్సరాల పాలనలో తెలంగాణని దేశంలో అభివృద్ధి పథంలో నిలబెట్టారు, వారు గొప్ప పరిపాలన దక్షకుడని.. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది, ఇప్పటికే తెలంగాణ ప్రజలకు అర్థం అవుతుంది హామీలు నెరవేర్చడంలో విఫలం అవుతున్నారు. ఈ ప్రభుత్వం ఎక్కువ రోజులు ఉండేది కాదు. తొందర్లోనే మళ్ళీ మన కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు అని పేర్కొన్నారు. ఆనంతరం అనారోగ్య కారణంగా కుడి కాలు కోల్పోయిన మాట్ల క్రాంతి కుమార్, భార్య రేణుక పిల్లలు మౌనిక, మానస లకు మేయర్ జక్క వెంకట్ రెడ్డి మనో ధైర్యం కల్పించడంతో పాటు కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా చిరు వ్యాపారం ప్రారంభించుకోవడానికి అవసరమైన నగదు రూ. 20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం తరపున సహకారం అందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో పాటు అవసరమైన అన్ని సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కిరాయి ఇండ్లలో కరెంట్ బిల్లుల కిరికిరి

**-బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (క్విక్ టుడే) :** ఆరు గ్యారెంటీల పథకాలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అనేక విధాలుగా కొర్రీలు పెడుతూ పట్టణాలలో కిరాయిలకు ఉంటున్న వారికి 200 యూనిట్లు విద్యుత్ వినియోగంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్ ప్రభుత్వంపై మండిపడ్డారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ పార్టీ 200 లోపు యూనిట్ల విద్యుత్ వినియోగించే అందరికీ ఉచితంగా విద్యుత్ కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 200 యూనిట్ల విద్యుత్ వినియోగించుకునే వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఉచితంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

## పీర్జాదిగూడ నూతన కమిషనర్ కు కాంగ్రెస్ నాయకుల సన్మానం

**– బాధ్యతలు స్వీకరించిన త్రిలేశ్వర్ రావు**



**పీర్జాదిగూడ, క్విక్ టుడే :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన త్రిలేశ్వర్ రావును కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. శనివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మోహన్, రంజిత్ రెడ్డి, రమేష్, పవన్ గౌడ్, యాసారం నాగేష్, ఐలేష్ యాదవ్, మజర్, కవిడె కుమార్, భాస్కర్, సోమయ్య, నాగరాజు, జంగా చారీ, వంగూరి పరమేష్, వేణుగోపాల్ రెడ్డి, మణిరం నాయక్, సైదానాయక్, విజయందర్ రెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్, నగేష్, సుదీర్, శ్రీకాంత్ పటేల్, మహిళా అధ్యక్షులు శ్రీలత, బద్రు నాయక్, ఎన్ఎస్ కె దుర్గ, శారద, రవళి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, %చీూఖ×% నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## కులగణన బిల్లు ఆమోదంపై

# జ్యోతిరావు పూలే చిత్రపటానికి పాలాభిషేకం



పీర్జాదిగూడ, క్విక్ టుడే : తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో కులగణనపై తీర్మానాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన బిల్లు ను అసెంబ్లీలో ఏకపక్షంగా ఆమోదించడంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగా బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాన్ని తెలంగాణ ప్రభుత్వం నిలబెట్టుకుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మోహన్, రంజిత్ రెడ్డి, రమేష్, పవన్ గౌడ్, యాసారం నాగేష్, ఐలేష్ యాదవ్, మజర్, కవిడె కుమార్, భాస్కర్, సోమయ్య, నాగరాజు, జంగా చారీ, వంగూరి పరమేష్, వేణుగోపాల్ రెడ్డి,మణిరం నాయక్, సైదానాయక్, విజయందర్ రెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస్, నగేష్,సుదీర్, శ్రీకాంత్ పటేల్, మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్, ఎన్ ఎన్ కే దుర్గ, శారద, రవళి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు నాయకులు, ఎన్ ఎస్ యూఐ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## కోచింగ్ సెంటర్ ను

# సద్వినియోగం చేసుకోవాలి

### - గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (క్విక్ టుడే) :** ఉచిత కోచింగ్ సెంటర్లో శిక్షణ పొంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారు పేదలకు సహాయ సహకారాలు అందిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి కోరారు. గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా నిర్వహించిన ఉచిత కోచింగ్ పొంది ,పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన వారికి గుత్తా వెంకట్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మెమెంటో ,శాలువాతో శనివారం సన్మానించారు. ఈ సందర్భంగా అమిత్ రెడ్డి మాట్లాడుతూ కోచింగ్ సెంటర్ల ద్వారా ప్రభుత్వ ఉద్యోగం సాధించిన వారు విద్యార్థిని, విద్యార్థులకు, యువతీ, యువకులకు, నిరుద్యోగులకు, ఆదర్శంగా నడుచుకొని ఉద్యోగం సంపాదించడానికి, మెలుకువలు నేర్పాలని కోరారు. ఉద్యోగాలకు సంపాదించడానికి కావలసిన మెటీరియల్ ఉంటే ఇతరులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమములో కోచింగ్ ఫాకల్టీ శ్రీనివాస్ బి.ఆర్.ఎస్ నాయకులు, అయితగాని స్వామి గౌడ్,హరికృష్ణ ,గోపాల్ రెడ్డి ,సంజీవ,ఎర్రమదా వెంకట్ రెడ్డి వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన అభ్యర్థులు పాల్గొనడం జరిగింది.



# కమల్‌నాథ్ బీజేపీలో చేరే ప్రశ్నే లేదు

## : దిగ్విజయ్ సింగ్



**మధ్యప్రదేశ్ :**మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ బీజేపీలో చేరనున్నారని ప్రచారం జరుగుతున్నది. అయితే, వార్తలను కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు కమల్‌నాథ్ తోసిపుచ్చారు. తాను కమల్‌నాథ్‌తో మాట్లాడానని.. ఆయన ఎక్కడికీ వెళ్లడం లేదన్నారు. బీజేపీలో చేరుతారన్నది మీడియా కల్పితమని.. ఆయన ఎప్పటికీ సోనియా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్‌ను వదిలి వెళ్లరన్నారు. అయితే, కమల్‌నాథ్ చింద్వారాలో పలు కార్యక్రమాలను రద్దు చేసుకొని భోపాల్ మీదుగా ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.ప్రస్తుతం ఢిల్లీలో బీజేపీ భారీ సమావేశం జరుగుతున్నది. మధ్యప్రదేశ్‌కు చెందిన బీజేపీ నేతలంతా అక్కడే ఉన్నారు. ఈ క్రమంలో కమల్‌నాథ్‌తో పాటు ఆయన కుమారుడు నకుల్ నాథ్ సైతం ఢిల్లీకి బయలుదేరి వెళ్లడంతో ఆయన బీజేపీలో చేరునున్నట్లు ప్రచారం జరుగుతున్నది. మధ్యప్రదేశ్ పీసీసీ అధ్యక్ష పదవి నుంచి తప్పించిననాటి నుంచి కమల్‌నాథ్ ఆగ్రహంతో ఉన్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆ తర్వాత ఆయన పార్టీ కార్యక్రమాలకు ఎక్కువగా హాజరవడం లేదు.దిగ్విజయ్ సింగ్ జబల్‌పూర్‌లో మాట్లాడుతూ కమల్‌నాథ్ చింద్వారాలోనే ఉన్నారన్నారు. ఏదైనా సంచలనమైతే తప్ప అది జరగదన్నారు. కమల్‌నాథ్ నెహ్రూ, గాంధీ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలిచి రాజకీయ జీవితాన్ని ప్రారంబి,ంచారన్నారు. ఇందిరా గాంధీని జైలుకు పంపాలని జనతా పార్టీ ప్రభుత్వం భావించిన సమయంలో ఆయన పోరాటం చేశారని.. అలాంటి వ్యక్తి సోనియాగాంధీ కుటుంబాన్ని, కాంగ్రెస్‌ను వీడుతాడని ఊహించగలరా? అంటూ దిగ్విజయ్ సింగ్ ప్రశ్నించారు.

# అది వైట్ పేపర్ కాదు. అబద్దాల చిత్తు పేపర్

## : వై సతీష్ రెడ్డి



**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం వైట్ పేపర్ అంటే అర్థాన్నే పూర్తిగా మార్చేసింది.. శ్వేతపత్రాన్ని నల్లపత్రంగా, పూర్తిగా అబద్ధాల పత్రంగా, తమకు నచ్చిన అంశాలు చెప్పుకునే ఓ రఫ్ పేపర్ గా మార్చేసింది అని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్ రెడ్డి మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖపై వైట్ పేపర్ ఇవ్వడం అంటే.. రాష్ట్రంలోని భారీ ప్రాజెక్టుల నుంచి చిన్నతరహా నీటి వనరుల దాకా అన్ని వివరాలు ఉండాలి. ఎన్ని ప్రాజెక్టులు ఉన్నాయి.?. వాటి సామర్థ్యం, వాటి ద్వారా అందుతున్న సాగునీరు.? గతంలో ప్రాజెక్టుల పరిస్థితి..? ప్రస్తుత పరిస్థితి%ా% ఎన్ని చెరువులను పునరుద్ధరించారు.? వాటి ద్వారా వచ్చిన ఫలితం ఏంటనేది కూడా శ్వేతపత్రంలో ఉండాలన్నారు.సాగు విస్తీర్ణం ఎక్కడి నుంచి ఎక్కడికి పెరిగింది..? పంటల ఉత్పత్తి ఎన్ని టన్నుల నుంచి ఎన్ని టన్నులకు పెరిగింది.? ఒకప్పుడు మంచినీటి సరఫరా ఎలా ఉండేది.? ఇప్పుడు మంచినీరు ఎలా అందుతోంది.? పరిశ్రమలకు నీటి వసతి ఎలా ఉంది.? దీని కోసం చేసిన ఖర్చు ఎంత.? నీరు అందడం వల్ల పెరిగిన స్థూల ఉత్పత్తి ఎంత.? అనే వివరాలు పొందుపరచాలి.2014లో రాష్ట్రంలో సాగు విస్తీర్ణం కోటి 31 లక్షల ఎకరాలు. 2023కు వచ్చే సరికి అది రెండు కోట్ల20 లక్షల ఎకరాలకు పెరిగింది. కేవలం 9 ఏళ్లలో దాదాపుగా రెట్టిపు అయ్యింది. 2014లో 68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండితే..

2023లో అది 2.7 కోట్ల మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఇలా పెరిగిన పరిశ్రమలు, వాటిలో పెరిగిన ఉత్పత్తి.. పెరిగిన పంటల విలువ, వాటి వలన పెరిగిన రాష్ట్ర స్థూల ఉత్పత్తి.. ఇలా అన్ని లెక్కలు వైట్ పేపర్‌లో ఉండాలి అని సతీష్ రెడ్డి అన్నారు.కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వైట్ పేపర్ కి అర్థం తెలిసినట్టు లేదు. కేవలం కొన్ని పేజీలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేసుకొచ్చి ఇదే నీటి పారుదల శాఖపై శ్వేతపత్రం అని చెప్పడాన్ని బట్టి కాంగ్రెస్ సర్కారు ఉద్దేశం, దురుద్దేశం ఏంటో కూడా స్పష్టమౌతోంది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా కూడా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతుంటే మంత్రులు పదే పదే అడ్డుకోవడాన్ని బట్టి.. సర్కారు కేవలం గత ప్రభుత్వంపై బురదజల్లే ఉద్దేశం తోనే శ్వేతపత్రాన్ని అడ్డుపెట్టుకుని డ్రామా చేస్తోందనే విషయం స్పష్టమైంది. 2014కు ముందు రాష్ట్రంలో నీటి వసతి, ప్రాజెక్టుల పరిస్థితి, ప్రస్తుతం ప్రాజెక్టుల పరిస్థితి, భూగర్భజలాలు, పండ ుతున్న పంటల వివరాలు చెప్పేందుకు ప్రయత్నించిన హరీష్ రావు గారిని పదే పదే అడ్డుకుని సభాసమయాన్ని వృథా చేశారు.

## తలుపులు తెరిచే ఉన్నాయన్న లాలూ వ్యాఖ్యలపై నితీశ్ ఎలా స్పందించారంటే?



**పాట్నా:** బీహార్ సీఎం, జేడీ(యూ) అధ్యక్షుడు నితీశ్ కుమార్‌కు తలుపులు తెరిచే ఉన్నాయని ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ శుక్రవారం మీడియాతో అన్నారు. మహాకూటమిలోకి ఆయన తిరిగి వస్తే చూద్దామని చెప్పారు. అయితే లాలూ చేసిన ఈ వ్యాఖ్యలపై నితీశ్ కు మార్ శనివారం స్పందించారు. ఎవరు ఏమి చెప్పినా తాను పట్టించుకోనని అన్నారు. 'పరిస్థితులు సరిగ్గా లేవు. అందుకే నేను వారిని (ఆర్జేడీ) వీడాను' అని చెప్పారు. తమ మధ్య ఏం తప్పు జరిగిందో అన్నదానిపై ఇప్పుడు దర్యాప్తు చేస్తామని మీడియాకు తెలిపారు.కాగా, ప్రతిపక్ష కూటమికి 'ఇండియా' బ్లాక్ అని పేరు పెట్టడం తనకు ఇష్టం లేదని నితీశ్ కుమార్ తెలిపారు. 'నేను నా వంతు ప్రయత్నం చేశా. కూటమికి ఈ పేరు పెట్టడానికి నేను ఇష్టపడలేదు. నా మనస్సులో వేరే విషయం ఉంది' అని అన్నారు. అయితే ఆ కూటమితో పొత్తు ముగిసిందని చెప్పారు. బీహార్ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నానని వెల్లడించారు.జనవరిలో ఆర్జేడీ నేతృత్వంలోని మహాకూటమి ప్రభుత్వం నుంచి తప్పుకున్న నితీశ్ కుమార్ మళ్లీ బీజేపీతో జతకట్టారు. ఎన్డీయే మద్దతుతో మరోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఇకపై శాశ్వతంగా ఎన్డీయేతో కలిసి ఉంటానని స్పష్టం చేశారు.

## రాజ్యసభ టికెట్ కావాలన్న కమల్‌నాథ్.. తిరస్కరించిన కాంగ్రెస్..!



**న్యూఢిల్లీ :** మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ భారతీయ జనతా పార్టీలో చేరుతున్నట్లు వార్తలు షికారు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ అనుహ్య పరిణామానికి కారణం.. రాజ్యసభ టికెట్ కారణమని తెలుస్తోంది. తనను రాజ్యసభకు నామినేట్ చేయాలని కమల్ నాథ్ కాంగ్రెస్ పార్టీని కోరగా, ఆ ప్రతిపాదనను పార్టీ అగ్రనాయకత్వం సున్నితంగా తిరస్కరించినట్లు ఆయన మద్దతుదారులు చెబుతున్నారు. రాజ్యసభ టికెట్ ఇవ్వకపోవడంతోనే కమల్ నాథ్ కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.కమల్ నాథ్‌తో పాటు ఆయన కుమారుడు నకుల్‌నాథ్ కూడా కమలం గూటికి చేరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ అంశంపై ఇప్పటి వరకు అధికారిక ప్రకటన రాలేదు. కానీ ఆ రాష్ట్ర బీజేపీ ప్రతినిధి చేసిన ఓ పోస్టు ఇప్పుడు సంచలనంగా మారింది. గతంలో కమల్‌నాథ్‌కు మీడియా అడ్వైజర్‌గా చేసిన నరేంద్ర సలూజా.. ఎక్స్ అకౌంట్‌లో కమల్‌నాథ్, నకుల్‌నాథ్ ఫోటోను పోస్టు చేశాడు. దానికి జై శ్రీరామ్ అని క్యాప్షన్ ఇచ్చాడు. మరో వైపు నకుల్‌నాథ్ తన ట్విట్టర్ ఖాతా ప్రొఫైల్ నుంచి కాంగ్రెస్ పదాన్ని తీసేశారు. ప్రస్తుతం ఆయన చింద్వారా నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎంపీగా ఉన్నారు.

## గర్భిణీపై సామూహిక లైంగిక దాడి..

### ఆపై కిరోసిన్ పోసి నిప్పంటించారు



**భోపాల్:** ముగ్గురు వ్యక్తులు గర్భిణీపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. మరో మహిళతో కలిసి ఆమెపై కిరోసిన్ పోసి నిప్పంటించారు. 80 శాతం కాలిన గాయాలైన ఆ గర్భిణీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలతో పోరాడుతున్నది. మధ్యప్రదేశ్‌లోని మొరెనా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 34 ఏళ్ల మహిళ గర్భవతి. ఆమె భర్త తనపై అత్యాచారానికి పాల్పడినట్లు చాంద్ కా పురా గ్రామానికి చెందిన ఒక మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో గర్భిణీ మహిళ భర్తను అరెస్ట్ చేయడంతో జైలుకెళ్లిన అతడు బెయిల్‌పై విడుదలయ్యాడు.కాగా, భర్తపై అత్యాచారం కేసు పెట్టిన మహిళతో రాజీ కోసం గర్భిణీ ప్రయత్నించింది.

ఆ మహిళ గ్రామానికి వెళ్లింది. ఆ ఇంట్లో ఉన్న ముగ్గురు వ్యక్తులు ఆమెపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. ఆ తర్వాత ఆ మహిళతోపాటు ఆ ముగ్గురు కలిసి గర్భిణీపై కిరోసిన్ పోసి నిప్పంటించారు. 80 శాతం కాలిన గాయాలైన ఆమెను గ్వాలియర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే ఆమె పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు. మెజిస్ట్రేట్ సమక్షంలో ఆమె స్టేట్ మెంట్‌ను రికార్డ్ చేసినట్లు పోలీసులు చెప్పారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## మనీలాండరింగ్ కేసులో బీజేడీ

### ఎమ్మెల్యేకు ఈడీ నోటీసులు..!



**న్యూఢిల్లీ :**సమన్లు జారీ చేసింది. బరపడ ఇంజినీరింగ్ కాలేజీ భూ అక్రమాలకు సంబంధించిన కేసులో సమల్‌తో పాటు ఆయన తనయుడు ప్రయస్కాంతికి సమన్లు పంపినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అన్ని పత్రాలతో ఈడీ ఎదుట విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో తండ్రీకొడుకులను ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.ఫోర్జరీ, మోసం కేసులో ఈ నెల 15న ఒడిశాలోని భద్రక్, భువనేశ్వర్ నగరాల్లోని పది ప్రదేశాల్లో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించింది. బరపడ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ సొసైటీకి చెందిన ప్రయస్కాంతి సమల్ (మాజీ అధ్యక్షుడు), మనోజ్ కుమార్ గోస్వామి (కార్యదర్శి)తో పాటు పలువురిని అరెస్టు చేసింది. తనిఖీల్లో వివిధ పత్రాలతో పాటు డిజిటల్ పరికరాలు, రూ.9లక్షల నగదు, తేదీ లేని చెక్కులు, ల్యాండ్ అగ్రిమెంట్, రూ.40లక్షల విలువైన టాయోటా ఫార్చ్యూనర్ కారును ఈడీ స్వాధీనం చేసుకున్నది.

## మా కోసం మీరేం చేశారు?.. కేంద్ర మంత్రిని నిలదీసిన మత్స్యకారులు




**బెంగళూరు:** కేంద్ర మంత్రి, కర్ణాటక బీజేపీ ఎంపీ శోభా కరంద్లాజే స్థానిక మత్స్యకారుల నుంచి నిరసన సెగ ఎదుర్కొన్నారు. తమ కోసం ఆమె ఏం చేశారంటూ వారు నిలదీశారు. గురువారం ఉడిపిలో జాతీయ రహదారుల శాఖ అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శోభాతో మత్స్యకారుల సంఘం నాయకుడు కిషోర్ సువర్ణ, మరి కొందరు మాట్లాడారు. మాల్పే నుంచి ఉడిపి వరకు హైవే నిర్మాణంలో జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పదేళ్లుగా మీకు ఓటేశాం, మాకేం చేశారు. ఈ ప్రాంత ప్రజలను పిలిచి మీటింగ్ పెట్టారా? ఆ పని ఎందుకు చేయలేదు. మీరు మా ప్రజాప్రతినిధి కాదా? మీకు బాధ్యత లేదా? ఆ రహదారికి సంబంధించి ఎందుకు చర్యలు తీసుకోలేదు?' అని ఆమెను ప్రశ్నించారు.కాగా, ఈ అంశంపై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో ఫోన్‌లో మాట్లాడినట్లు శోభా అన్నారు. దీనిపైనా మత్స్యకార నేతల ఆమెను నిలదీశారు. 'కేంద్ర మంత్రి గడ్కరీ అబద్ధాలు చెబుతున్నారని రాత పూర్వకంగా ఇవ్వండి. మేం మిమ్మల్ని మళ్లీ అడగబోం' అని మరొకరు అన్నారు. గోతులమయంగా మారిన మూడున్నర కిలోమీటర్ల రహదారిపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు.

## పిజ్జా షాప్ నుంచి సెక్స్ రాకెట్.. పోలీసులు రైడ్



**లక్నో:** ఒక పిజ్జా షాప్ నుంచి సెక్స్ రాకెట్ నడుపుతున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ పిజ్జా షాప్‌పై రైడ్ చేశారు. అసభ్య, అభ్యంతరకర వస్తువులను గుర్తిం చారు. ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అమ్రోహా సిటీలోని ఒక పిజ్జా షాపు ముసుగులో సెక్స్ రాకెట్ నిర్వ హిస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. దీంతో పోలీసులు రైడ్ చేశారు. ఆ పిజ్జా షాపును తనిఖీ చేశారు. అభ్యంతరకర, అసభ్యకర వస్తువులను కనుగొన్నారు. అయితే ఎవరైనా నిందితులను పోలీసులు అరెస్టు చేశారా?, బాధిత మహిళలను రక్షించారా? అన్నది తెలియలేదు.కాగా, ఈ సంఘటనపై అమ్రోహా పోలీసులు స్పందించారు. పిజ్జా షాపు ముసుగులో సెక్స్ రాకెట్ నిర్వహిస్తున్నట్లు వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు ఆ పిజ్జా షాపులో పోలీసుల రైడ్‌కు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## రోడ్డు ప్రమాదంలో ఆప్ ఎమ్మెల్యేకు తీవ్ర గాయాలు



**చండీఘర్ :** పంజాబ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆప్ ఎమ్మెల్యే కరంబీర్ సింగ్‌తో పాటు మరో నలుగురు తీవ్రంగా గాయ పడ్డారు. ఆప్ ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న కారు ఘోగ్రా గ్రామానికి సమీపంలో ఓ కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టింది. దీంతో ఎమ్మెల్యేకు తీవ్ర గాయాలయ్యాయి. ఎమ్మెల్యే కరంబీర్ హోషియాపూర్ జిల్లాలోని దసుయా నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఎమ్మెల్యే తల్వారా పట్ట ణానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఎమె ్మల్యేతో పాటు ఆయన వ్యక్తిగత సహాయకుడు శుభం, గన్‌మెన్ అమృత్ దీప్ సింగ్, డ్రైవర్ జ స్సా సింగ్, మరో వ్యక్తి దల్జీత్ సింగ్ గాయపడ్డారు. క్షతగాత్రులను దసుయాలోని సివిల్ ఆస్పత్రికి తరలించారు. ఎమ్మెల్యేతో పాటు మిగతా వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

## తమిళనాడులో పీచు మిఠాయిపై నిషేధం..



**చెన్నై :** పీచు మిఠాయి.. ఈ పేరు వినగానే పిల్లలు ఎగిరి గంతులేస్తారు. పెద్దలు కూడా ఈ మిఠాయిని తినేందుకు ఆసక్తి చూపుతారు. అలా నోట్లో వేసుకోగానే కరిగిపోతోంది పీచు మిఠాయి. పిల్లల నుంచి పెద్దల వరకు ఎంతో ఇష్టపడే ఈ పీచు మిఠాయిపై తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తమిళనాడు వ్యాప్తంగా పీచు మిఠాయి విక్రయాలపై నిషేధం విధిస్తున్నట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సుబ్రమణియన్ వెల్లడించారు. పీచు మిఠాయి తయారీకి ఉపయోగించే వాటిలో క్యాన్సర్ కారక రసాయనాలు ఉన్నట్లు పరిశోధనల్లో తేలిందని, అందుకే దీన్ని నిషేధిస్తున్నట్లు పేర్కొన్నారు.పరిశోధనల్లో భాగంగా పీచు మిఠాయిల్లో రోడమైన్-బీ అనే కెమికల్‌ను గుర్తించారు. కృత్రిమ రంగుల కోసం దీన్ని పీచు మిఠాయిల్లో వినియోగిస్తున్నట్లు తేలింది. సాధారణంగా ఈ రోడమైన్ బీని ఇండస్ట్రీయల్ డైగా పిలుస్తారు. దీన్ని ఎక్కువగా దుస్తుల కలరింగ్, పేపర్ ప్రింటింగ్‌లో వినియోగిస్తారు. ఫుడ్ కలరింగ్ కోసం దీన్ని ఉపయోగించడం వల్ల దీర్ఘకాలంలో అనేక అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు. రోడమైన్-బీ అనే కెమికల్ మన శరీరంలోకి వెళ్తే.. కిడ్నీ, లివర్ పనితీరుపై తీవ్ర ప్రభావం చూపిస్తుందన్నారు. అంతేకాకుండా అల్సర్ వంటి సమస్యలతో పాటు క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ క్రమంలో తమిళనాడులో పీచు మిఠాయిపై నిషేధం విధించారు. పీచు మిఠాయి తయారీ, విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆరోగ్య శాఖ మంత్రి హెచ్చరించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి సుబ్రమణియన్ ఆదేశించారు.

## ఇన్‌శాట్ 3డీఎస్ ప్రయోగం విజయవంతం..

### అభినందనలు తెలిపిన చైర్మన్



**న్యూఢిల్లీ :**భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన ఇన్‌శాట్ 3డీఎస్ ప్రయోగం విజయవంతమైంది. జీఎస్ఎల్‌వీ- ఎఫ్ 14 వాహక నౌక ద్వారా ఇస్రో ఇన్‌శాట్ డీఎస్ శాటిలైట్‌ను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశ పెట్టింది. శ్రీహరికోటలోని షార్ రెండో నెంబర్ లాంచ్‌ప్యాడ్ నుంచి సాయంత్రం 5.35 గంటలకు జీఎస్ఎల్‌వీ-ఎఫ్14 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ప్రయోగం కోసం శుక్రవారం మధ్యాహ్నం 2.05 గంటలకు ప్రారంభమైంది. కౌంట్‌డౌన్ 27.30 గంటల పాటు నిరంతరాయంగా కొనసాగింది.ఇన్‌శాట్ 3డీఎస్ ఉపగ్రహం ద్వారా వాతావరణ పరిశీలనలను మెరుగుపరిచేందుకు.. భూమి, సముద్ర ఉపరితల వాతావరణం అధ్యయనం చేయనుండగా.. పరిశోధనల కోసం ఇస్రోకు మెరుగైన సమాచారం అందించనున్నది. శాటిలైట్ పదేళ్ల పాటు ఇస్రోకి సేవలు అందించనున్నది. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ మాట్లాడుతూ ప్రయోగం విజయవంతమైనట్లు ప్రకటించారు. శాస్త్రవేత్తల బృందానికి అభినందనలు తెలిపారు.అనుకున్న విధంగానే ఇన్‌శాట్ 3డీఎస్ ఉపగ్రహాన్ని జీఎల్ఎల్‌వీ-ఎఫ్14 విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టిందని వెల్లడించారు. ఇన్‌శాట్ ప్రయోగం విజయవంతమైందని చెప్పేందుకు సంతోషిస్తున్నానన్నారు. నిర్దేశించి విధంగానే రాకెట్ కక్ష్యలో ప్రవేశించిందని.. ప్రక్రియ అంతా సాఫీగా సాగిందన్న ఆయన.. మిషన్‌లో పాలుపంచుకున్న శాస్త్రవేత్తలు, సిబ్బంది అందరికీ అభినందనలు తెలుపుతున్నానన్నారు.ఇన్‌శాట్ 3డీఎస్‌తో ఖచ్చితమైన సమాచారం అందుతుందన్నారు. భూ, సముద్ర వాతావరణంపై ఖచితత్వంతో సమాచారం సాధ్యమవుతుందన్నారు. ప్రయోగం విజయవంతంగా నిర్వహించిన ఇస్రో బృందానికి కేంద్రమంత్రి జితేంద్రసింగ్ అభినందనలు తెలిపారు. అంతరిక్షరంగంలో అనేక విషయాలు సాధించామన్నారు. మోదీ ప్రోత్సాహంతో ఇస్రో వరుస విజయాలు సాధిస్తుందని పేర్కొన్నారు.

## చందానగర్‌లో అల్యూమినియం ఫ్యాక్టరీ వద్ద అగ్నిప్రమాదం



**హైదరాబాద్ :** చందానగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని అల్యూమినియం(ఆలిండ్) ఫ్యాక్టరీ వద్ద శనివారం సాయంత్రం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. సినిమా షూటింగ్‌ల కోసం ఏర్పాటు చేసిన షూటింగ్ సెట్ల వెనుకాల ఉన్న డంపింగ్ యార్డులో మంటలు చెలరేగాయి. దాదాపు గంట నుంచి డంపింగ్ యార్డు కాలుతోంది. దట్టంగా పొగలు అలుముకున్నాయి. షూటింగ్ అనంతరం షూటింగ్ సెట్లకు సంబంధించిన వృథా మెటీరియల్‌ను షూటింగ్ సిబ్బంది డంపింగ్ చేస్తోంది.

## హర్యానాలో కురుమ సంఘం భవనానికి కృషి చేస్తా

### : గవర్నర్ బండారు దత్తాత్రేయ

**అబిడ్స్ :** హర్యానా రాష్ట్రంలో కురుమ సంఘం భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం ద్వారా కేటాయించేందుకు కృషి చేస్తానని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర కురుమ సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం ఆధ్వర్యంలో నిర్వహించిన షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ డెలిగేట్స్ 2024 సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ కురుమలు రాజకీయంగా రాణించి, చట్ట సభలలో ప్రాతినిధ్యం వహించాల్సిన అవసరంఉందని పేర్కొన్నారు. హర్యానా కురుమ అకాడమిక్ హాస్టల్ భవనం కోసం స్థలం కావాలని ఎమ్మెల్సీ కోరగా ప్రభుత్వం తరపున కేటాయించేందుకు గాను తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మాజీ కర్నాటక మంత్రి హెచ్ఎం రేవన్న మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 12 కోట్ల మంది కురుమలు ఉన్నారని, ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా కురుమలను పిలుచుకుంటారని తెలిపారు.ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దశలవారీగా కురుమ వసతి హాస్టల్ భవనాలను నిర్మించి అందులో అకాడమిక్ స్టడీ సర్కిల్‌లను ఏర్పాటు చేసి నిరుపేద కురుమలకు ఐఏఎస్, ఐపీఎస్ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జాతీయ సమావేశంలో షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ వ్యవ



స్థాపక అధ్యక్షుడు ఎహెచ్ విశ్వనాథ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బూరుగడ్డ నాగేష్, క్యామ మల్లేషం, రాష్ట్ర కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టోల్ ఫీజు చెల్లింపులకు 9 బ్యాంకులను నామినేట్ చేసిన ఎన్‌హెచ్ఏఐ..

### ఎందుకంటే..?!

**న్యూఢిల్లీ :**పేటీఎం పేమెంట్స్ బ్యాంకింగ్ లిమిటెడ్ (పీపీబీఎల్)పై ఆర్బీఐ నిషేధం నేపథ్యంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) కీలక నిర్ణయం తీసుకున్నది. దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై 247 టోల్ ప్లాజాల వద్ద టోల్ ఫీజు చెల్లింపులకు తొమ్మిది బ్యాంకులను నామినేట్ చేసింది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ తదితర బ్యాంకులు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ టోల్ ప్లాజాల వద్ద టోల్ ఫీజు చెల్లింపులకు పేటీఎం 'ఫాస్టాగ్' ఖాతాల స్థానే ఈ బ్యాంకులను నోడల్ బ్యాంకులుగా ఎన్‌హెచ్ఏఐ నిర్ణయించింది.ఇంతకుముందు పేటీఎం పేమెంట్స్ బ్యాంకును తమ రిజిస్టర్ బ్యాంకుగా తొలగిస్తూ 'ఎన్‌హెచ్ఏఐ' అనుబంధ సంస్థ ఇండియన్ హైవే మేనేజ్‌మెంట్ కంపెనీ (ఐహెచ్ఎంసీఎల్) నిర్ణయం తీసుకుంది. దీంతో పేటీఎం కొత్తగా ఫాస్టాగ్ స్టిక్కర్లను జారీ చేయలేదు. టోల్ ప్లాజాల వద్ద టోల్ ఫీజుల వసూళ్లలో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ వాటా 14 శాతం వాటా. ప్రతి రోజూ 247 టోల్ ప్లాజాల వద్ద సగటున పేటీఎం రూ.190 కోట్ల టోల్ ఫీజు వసూలు చేస్తుం ది.సుదీర్ఘకాలంగా కేవైసీ నిబంధనలు, ఇతర బ్యాంకింగ్ నిబంధనలను అమలు చేయడంలో విఫలమైనందున పేటీఎం పేమెంట్స్ బ్యాంకింగ్ లిమిటెడ్ (పీపీబీఎల్)పై ఆర్బీఐ నిషేధం విధించింది.



ఈ నెల 29 తర్వాత పీపీబీఎల్ ఖాతాదారుల నుంచి డిపాజిట్ సేకరించొద్దని ఆదేశించింది. పేటీఎం వాలెట్లు, ప్రీ పెయిడ్ సర్వీసులు, ఫాస్టాగ్, ఇతర సర్వీసుల కోసం మనీ డిపాజిట్ చేయొద్దని ఆ ఆదేశాల్లో పేర్కొంది. కానీ, శనివారం ఈ గడువును మార్చి 15కు పొడిగించింది.

## 'అక్బర్' సింహం ఎన్‌క్లోజర్‌లో ఆడ సింహం 'సీత'.. కోర్టును ఆశ్రయించిన వీహెచ్‌పీ

**కోల్‌కతా:** సింహాల పేర్ల వివాదంపై విశ్వహిందూ పరిషత్ (వీహెచ్‌పీ) కోర్టును ఆశ్రయించింది. 'అక్బర్' పేరున్న మగ సింహం, 'సీత' పేరున్న ఆడ సింహాన్ని ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. అటవీ శాఖ పాల్పడిన ఈ చర్య వల్ల హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆరోపించింది. ఆడ సింహం పేరు మార్పు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. పశ్చిమ బెంగాల్‌లో ఈ సంఘటన జరిగింది. సిలిగురి సఫారీ పార్క్‌లోని ఎన్‌క్లోజర్‌లో 'సీత' అనే ఆడ సింహంతో పాటు 'అక్బర్' అనే మగ సింహాన్ని ఉంచారు.కాగా, బెంగాల్ అటవీ శాఖ చర్యను సవాల్ చేస్తూ ఆ రాష్ట్ర వీహెచ్‌పీ కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించింది. ఈ చర్య హిందూ మతాన్ని అవమానించడమేనని, హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని ఆరోపించింది. ఆడ సింహం పేరును మార్చాలని కోరుతూ జల్పాయిగురి బెంచ్‌లో ఫిబ్రవరి 16న పిటిషన్ వేసింది. ఫిబ్రవరి 20న ఈ పిటిషన్‌పై విచారణ జరుగనున్నది.

మరోవైపు బెంగాల్ అటవీ శాఖ దీనిపై స్పందించింది. మగ, ఆడ సింహాలను త్రిపురలోని సెపాహిజాలా జూలాజికల్ పార్క్ నుంచి నుంచి సిలిగురిలోని సఫారీ పార్క్‌కు ఇటీవల తరలించినట్లు తెలిపింది. వాటిని ఇక్కడకు తీసుకురాక ముందు నుంచే అక్బర్, సీత పేర్లు ఉన్నాయని చెప్పింది. తాము కొత్తగా ఎలాంటి పేర్లు పెట్టలేదని వెల్లడించింది.



## తిరుమల శ్రీవారి భక్తులకు బిగ్ అప్‌డేట్..!

### మే నెల ఆర్జిత సేవలు, స్పెషల్ దర్శనం టికెట్ల విడుదల తేదీలు ఇవే..!




**తిరుమల:**తిరుమల శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం శుభవార్త చెప్పింది. మే నెలకు సంబంధించిన ఆర్జిత సేవలు, ప్రత్యేక ప్రవేశ దర్శనం, అంగ ప్రదక్షిణం, వసతి గదుల కోటా విడుదలకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రకటించింది. మే నెలకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన ఆర్జిత సేవల ఆన్ లైన్ లక్కీడిప్ కోసం రిజిస్ట్రేషన్ ఈ నెల 19న ఉదయం గంటల ప్రారంభమవుతుందని పేర్కొంది.21వ తేదీ ఉదయం 10 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని టీటీడీ తెలిపింది. అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు లక్కీడిప్‌లో టికెట్ల పొందిన భక్తుల జాబితా విడుదల చేయనున్నది. లక్కీడిప్‌లో టికెట్ల పొందిన వారు డబ్బులు చెల్లించి టికెట్లను ఖరారు చేసుకోవాలని టీటీడీ పేర్కొంది. ఇక కల్యాణం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్ సేవ, సహస్ర దీపాలంకరణ సేవా టికెట్ల కోటాను ఈ నెల 22న విడుదల ఉదయం 10 గంటలకు విడు దల చేయనున్నట్లు దేవస్థానం బోర్డు పేర్కొంది.శ్రీవారి వర్చువల్ సేవా టి కట్లను 22న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నది. అం గప్రదిక్షణం టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలిపింది. శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనం, గదుల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేస్తామని చెప్పింది. మే నెలకు సంబంధించిన వృద్ధులు, దివ్యాంగులు, దర్శన టికెట్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొంది.మే మాసానికి సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల కోటాను ఈ నెల 24న ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌ల విడుదల చేయనున్నట్లు పేర్కొంది. అలాగే తిరుమలతో పాటు తిరుపతిలో వసతి గదుల బుకింగ్‌ను అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నట్లు టీటీడీ వివరించింది. ఈ విషయాన్ని గమనించిన భక్తులు ఆన్‌లైన్‌లో టికెట్లను బుక్ చేసుకొని సహకరించాలని తిరుమల తిరుపతి దేవస్థానం కోరింది.

# యాక్సిస్ బ్యాంకుతో పేటీఎం భాగస్వామ్యం.. మర్చంట్ పేమెంట్స్ యధాతథం..!

**న్యూఢిల్లీ :**ప్రముఖ ఫిన్ టెక్ సంస్థ 'పేటీఎం పేమెంట్స్ బ్యాంకింగ్ లిమిటెడ్ (పీపీబీఎల్)'పై తన మర్చంట్ల సౌకర్యార్థం కీలక నిర్ణయం తీసుకున్నది. ఇందుకోసం ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ యాక్సిస్ బ్యాంక్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నది. దీంతో పేటీఎం క్యూఆర్ కోడ్, సౌండ్ బాక్స్, కార్డు మెషిన్లతో యధాతథంగా ఆపరేషన్లు నిర్వహించవచ్చు. ఇందుకోసం యాక్సిస్ బ్యాంకులో పేటీఎం పేరెంట్ సంస్థ 'వన్97 కమ్యూనికేషన్స్'.. ఎస్క్రో ఖాతాను ప్రారంభించనున్నది. దీని ప్రకారం పేటీఎం తన నోడల్ అకౌంట్‌ను యాక్సిస్ బ్యాంకుకు ట్రాన్స్ ఫర్ చేస్తుంది. దీంతో పేటీఎం మర్చంట్స్ సెటిల్మెంట్లు యథాతథంగా కొనసాగుతాయి.

మార్చి 15 తర్వాత కూడా మర్చంట్లందరి వద్ద పేటీఎం యాప్, పేటీఎం క్యూఆర్ కోడ్, సౌండ్ బాక్స్, కార్డ్ మెషిన్ కొనసాగుతాయి.కేవైసీ సహా పలు రెగ్యులేటరీ నిబంధనలను అమలు చేయడంలో పేటీఎం పేమెంట్స్ బ్యాంకింగ్ లిమిటెడ్ (పీపీబీఎల్) విఫలమైందని బయటి ఆడిటింగ్ సంస్థలతో ఆర్బీఐ నిర్వహించిన అడిటింగ్‌లో తేలింది. దీంతో ఈ నెల 29 నుంచి ఖాతాదారుల నుంచి డిపాజిట్ల సేకరణ, కస్టమర్లకు క్రెడిట్ ఫెసిలిటీ, టాపప్ రుణ పరపతి కల్పన, ఫాస్టాగ్ సేవలు, తదితర సర్వీసులు నిర్వహించొద్దని పేటీఎంను ఆర్బీఐ గత నెల 31న ఆదేశించింది. కస్టమర్ల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నిషేధాన్ని మార్చి 15 వరకూ సడలించింది.




# బజాజ్ పల్సర్ ఎన్ఎస్200 ఎన్ఎస్ 160 ఆవిష్కరణ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!

**న్యూఢిల్లీ :**బజాజ్ ఆటో భారత్ మార్కెట్లోకి అప్‌డేటెడ్ 2024 పల్సర్ ఎన్ఎస్ 200పల్సర్ ఎన్ఎస్ 160 మోడల్ మోటారు సైకిళ్లను ఆవిష్కరించింది. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న మోడల్ మోటారు సైకిళ్లతో పోలిస్తే స్వల్పంగా ఎక్కువ ధర పలుకుతాయి. కొన్నేండ్లుగా దేశీయ మార్కెట్లో రెండు ఎన్ఎస్ పల్సర్ మోటారు సైకిళ్ల విక్రయాలు గణనీయ స్థాయిలోనే జరుగుతున్నాయి.ఎల్ఈడీ డే టైం రన్నింగ్ ల్యాంప్స్, ఎల్ఈడీ హెడ్ ల్యాంప్స్‌తోపాటు 2024 వర్షన్ బజాజ్ పల్సర్ ఎన్ఎస్200, 2024 వర్షన్ బజాజ్ పల్సర్ ఎన్ఎస్160 బైక్‌లు వస్తున్నాయి. ప్రారంభం నుంచి పల్సర్ ఎన్ఎస్200, పల్సర్ ఎన్ఎస్160 బైక్‌లు హాలోజన్ హెడ్ ల్యాంప్ కలిగి ఉన్నాయి. వీటి ధరలు ఎంత అన్నది వెల్లడించలేదు.బజాజ్ పల్సర్ ఎన్160, బజాజ్ పల్సర్ ఎన్150 మోటారు సైకిళ్లలో తొలిసారి వినియోగించిన న్యూ డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ వినియోగిస్తున్నారు. లెఫ్ట్‌స్విచ్ గేర్ మీద బటన్ ద్వారా నియంత్రించే బ్లాక్డ్ ఔట్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్‌తో న్యూ డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంటుంది. గేర్ పొజిషన్ ఇండికేటర్, మొబైల్ నోటిఫికేషన్ అలర్ట్స్, తక్షణ ఫ్యుయల్ ఎకానమీ, డిస్టెన్స్ టూ ఏంప్టీ, ఏవరేజ్ ఫ్యుయల్ ఎకానమీ, టైం తదితర అలర్ట్‌లు వస్తాయి. వీటితోపాటు ట్రిప్ మీటర్, ఓడో మీటర్, స్పీడో మీటర్, ఫ్యుయల్ గాజ్ కూడా ఉంటాయి.

అనలాగ్ టాచో మీటర్ స్థానంలో న్యూ డిజిటల్ యూనిట్ ఏర్పాటు చేశారు. మోటారు సైకిల్ మీద రైడింగ్ చేస్తున్నప్పుడు ఫోన్ కాల్స్ అటెండ్ చేయవచ్చు.. రిజెక్ట్ చేయవచ్చు. మొబైల్ ఫోన్‌తో మోటారు సైకిల్ కనెక్ట్ చేయడానికి బజాజ్ రైడ్ కనెక్ట్ అప్లికేషన్ ఉంటుంది. మొబైల్ ఫోన్ల చార్జింగ్ కోసం యూఎస్బీ పోర్ట్ కూడా జత చేస్తున్నారు.బజాజ్ పల్సర్ ఎన్ఎస్200 మోటారు సైకిల్ 9750 ఆర్పీఎం వద్ద 24.16 బీహెచ్పీ విద్యుత్, 8000 ఆర్పీఎం వద్ద 18.74 ఎన్ఎం టార్క్



వెలువరిస్తుంది. మరోవైపు, పల్సర్ ఎన్ఎస్ 160 బైక్ 9000 ఆర్పీఎం వద్ద 16.96 బీహెచ్పీ విద్యుత్, 7250 ఆర్పీఎం వద్ద 14.6 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది.

# ఎన్‌హెచ్ఏఐ నిర్ణయంతో 2.4కోట్ల మందిపై ప్రభావం..!

## పేటీఎం ఫాస్టాగ్ డియాక్టివేట్ ఎలా చేయాలో తెలుసా..?

**న్యూఢిల్లీ :**నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఫాస్టాగ్ జారీ చేసే అధీకృత బ్యాంకుల జాబితా నుంచి పేటీఎం పేమెంట్స్ బ్యాంకును తొలగించింది. ఈ నిర్ణయంతో 2.40కోట్ల మందిపై ప్రభావం పడనున్నది. అయితే, వీరంతా ఫాస్టాగ్‌లను డీయాక్టివేట్ చేసుకొని మరో బ్యాంకుకు మార్చుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఈ క్రమంలో ఇండియన్ హైవే మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ ఫాస్టాగ్ వినియోగదారులకు అడ్వైజరీని జారీ చేసింది. 32 అధీకృత బ్యాంకుల నుంచి 'ఫాస్టాగ్' సేవలను పొందవచ్చని సూచించింది.ప్రస్తుతం పేటీఎం ఫాస్టాగ్ ఉన్న వాహనదారులు దాన్ని సరెండర్ చేసి అధీకృత బ్యాంకు నుంచి కొత్తగా ఫాస్టాగ్‌ను తీసుకోవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో 32 అధీకృత బ్యాంకుల జాబితాను ఇండియన్ హైవే మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ విడుదల చేసింది. ఆర్‌బీఐ సూచనల మేరకు కొత్త 'ఫాస్టాగ్' కేవైసీ ప్రక్రియను పూర్తి చేసేందుకు వినియోగదారులను ప్రోత్సహిస్తున్నట్లుగా పేర్కొన్నంది. గత నెల 19న రాసిన పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఫాస్టాగ్‌లను జారీ చేయకుండా చర్యలు తీసు




కున్నది.ఏటీఎం ఫాస్టాగ్‌ను ఎలా డియాక్టివేట్ చేయాలంటే..?ఫాస్టాగ్ పేటీఎం పోర్టల్‌లోకి లాగిన్ అవ్వాలి. ఆ తర్వాత ఐడీ, పాస్వర్డ్‌తో వ్యాలెట్‌లోకి లాగిన్ అవ్వాలి. ఆ తర్వాత ఫాస్టాగ్ నంబర్, రిజిస్టర్ మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేయాలి. పేజీని కిందికి స్క్రోల్ చేస్తే హెల్ప్, సపోర్ట్‌ను ఎంపిక చేసుకోవాలి. అందులో నీడ్ హెల్ప్ విత్ నాన్ ఆర్డర్స్ క్వెరీస్‌పై క్లిక్ చేయాలి. అందులో ఫాస్టాగ్ ప్రొఫైల్ అప్‌డేట్‌ను ఎంపిక చేసుకోవాలి. అందులో 'ఐ వాంట్ క్లోజ్ ఫాస్టాగ్ అండ్ ఫాలో ఫర్‌దర్ ఇన్‌స్ట్రక్షన్స్' సెలెక్ట్ చేసుకొని.. ఆ తర్వాత వచ్చే సూచనలను ఫాలో అవ్వాలి. పేటీఎం నుంచి ఫాస్టాగ్‌ను పోర్ట్ చేసేందుకు బదిలీ చేయాలనుకుంటున్న బ్యాంక్ కస్టమర్ కేర్‌కు కాల్ చేయాలి.వాహనం రిజిస్ట్రేషన్ నంబర్‌తో పాటు బ్యాంకు అడిగి సమాచారాన్ని ఇస్తే ఫాస్టాగ్‌ను పోర్ట్ చేస్తారు. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఫాస్టాగ్ అధికృత బ్యాంకుల జాబితాలో ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్, అలహాబాద్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ, ఫెడరల్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, సౌత్ ఇండియన్ బ్యాంక్, పీఎన్‌బీ, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్, ఎస్‌బ్యాంకు ఉన్నాయి. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం పేటీఎం నోడల్ ఖాతాను యాక్సిస్ బ్యాంకుకు మార్చింది. పేటీఎం నోడల్ అకౌంట్ కస్టమర్లు.. వ్యాపారుల లావాదేవీలు పరిష్కరించే మాస్టర్ ఖాతాలాంటిది.

# పేటీఎం ద్వారా లావాదేవీలు జరుపుతున్నారా?..

**న్యూఢిల్లీ :**పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వ రంగ నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ)కు చెందిన టోల్ వసూళ్ల అనుబంధ సంస్థ ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ (ఐహెచ్ఎంసీఎల్) షాకిచ్చింది. ఫాస్టాగ్‌ను జారీచేసే బ్యాంకుల జాబితా నుంచి పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌ను తొలగించింది. జాతీయ రహదారులను వినియోగించే వాహనదారులకు పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ద్వారా ఫాస్టాగ్ సేవలు ఇకపై అందబోవని, అంతరాయం లేని ప్రయాణం కోసం ఇతర బ్యాంకుల నుంచి ఫాస్టాగ్‌ను కొనుగోలు చేయాల్సిందిగా వారికి ఐహెచ్ఎంసీఎల్ సూచించింది. ఈ మేరకు ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ చేసింది.పేటీఎంకు 30 శాతం వాటాదేశంలో ప్రస్తుతం 8 కోట్లకుపైగా ఫాస్టాగ్ వినియోగదారులున్నారు. వీరిలో దాదాపు 30 శాతం పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ కస్టమర్లేనని ఎన్‌హెచ్ఏఐ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. కాగా, ఈ ఏడాది జనవరి 31న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ).. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఖాతాల్లో, వ్యాలెట్లలో, ఫాస్టాగ్‌లలో డిపాజిట్లు లేదా టాప్-అప్‌లను అంగీకరించరాదని స్పష్టం చేసింది. అయితే ఇంతకన్నా ముందే జనవరి 19న కొత్తగా ఫాస్టాగ్‌లను జారీ చేయకుండా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఐహెచ్ఎంసీఎల్ నిషేధం విధించడం గమనార్హం. ఇదిలావుంటే ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం కొత్త ఫాస్టాగ్ కోసం కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాల్సిందిగా పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ యూజర్లకు ఐహెచ్ఎంసీఎల్ స్పష్టం చేసింది. ఫాస్టాగ్ అనేది భారత్‌లో ఓ ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ సిస్టమ్. దీన్ని ఎన్‌హెచ్ఏఐ నిర్వహిస్తున్నది. జాతీయ రహదారులపై ప్రయాణిస్తున్నప్పుడు టోల్ ప్లాజాల వద్ద వాహనదారుల నుంచి నేరుగా టోల్ చార్జీలను రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ద్వారా ఈ సిస్టమ్‌లో వసూలు చేస్తారు. వాహనాలు ఆగాల్సిన పని ఉండదు. దీనివల్ల ట్రాఫిక్ జామ్ సమస్యలు తప్పుతాయి.

యాక్సిస్‌లోకి పేటీఎం నోడల్ అకౌంట్ఆర్బీఐ ఆంక్షల నేపథ్యంలో వన్97 కమ్యూనికేషన్స్ పేటీఎం నోడల్ అకౌంట్‌ను పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ నుంచి యాక్సిస్ బ్యాంక్‌కు మార్చింది. పేమెంట్ యాప్ పేటీఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ అన్నది తెలిసిందే. కాగా, లావాదేవీలకు




ఎటువంటి ఆటంకం రాకూడదనే ఈ నిర్ణయానికి వచ్చినట్టు చెప్తున్నారు. దీంతో మార్చి 15 తర్వాత కూడా పేటీఎం క్యూఆర్, సౌండ్‌బాక్స్, కార్డ్ మెషీన్ వినియోగం ఎప్పట్లాగే కొనసాగగలదని, కస్టమర్లు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బంది రాదని అంటున్నారు. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ నుంచి తమ నోడల్ అకౌంట్‌ను ఇతర బ్యాంకుల్లోకి మార్చుకుంటే పేటీఎం క్యూఆర్ కోడ్, పేటీఎం సౌండ్‌బాక్స్ లేదా పేటీఎం పీవోఎస్ టర్మినల్స్ మార్చి 15 తర్వాత కూడా కొనసాగుతాయని ఆర్బీఐ చెప్పింది. ఈ క్రమంలోనే యాక్సిస్ బ్యాంక్‌కు మార్చారు. ఫలితంగా పేటీఎం కస్టమర్లు, మర్చంట్లు పేటీఎం యాప్‌పై మునుపటిలాగే లావాదేవీలను చేసుకోవచ్చు.

## త్వరలో దేశీయ మార్కెట్లోకి రియల్ మీ 12o5జీ.. ఇవీ స్పెషిఫికేషన్స్..?!



**న్యూఢిల్లీ :**చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన రియల్‌మీ 12o 5జీ ఫోన్‌ను భారత్ మార్కెట్లో త్వరలో ఆవిష్కరించనున్నది. రియల్‌మీ 12ప్రో 5జీ, రియల్‌మీ12 ప్రోం 5జీ ఫోన్లను గత నెల లోనే భారత్ మార్కెట్లో ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. రియల్‌మీ 12o 5జీ ఫోన్‌తోపాటు రియల్‌మీ 12 5జీ ఫోన్ కూడా ఆవిష్కరిస్తారని తెలుస్తున్నది. ఈ నెలాఖరులో మలే షియా మార్కెట్లో రియల్‌మీ 12o 5జీ ఫోన్ ఆవిష్కరిస్తారని సమాచారం.రియల్‌మీ 12o 5జీ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్‌తో 6.67-అంగుళాల అమోలెడ్ డిస్ ప్లే విత్ 1800ఐ2400 పిక్సెల్స్ రిజొల్యూషన్ డిస్ ప్లే ఉంటుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7050 ఎస్వోసీ ప్రాసెసర్,

12 జీబీ ర్యామ్ 256 జీబీ స్టోరేజీ కెపాసిటీ, ఆండ్రాయిడ్ 14 బేస్డ్ రియల్‌మీ యూఐ కస్టమ్ స్కిన్ ఔటాఫ్ ది బాక్స్ వంర్షన్‌పై పని చేస్తుంది. 50-మెగా పిక్సెల్ సోనీ ఎల్వైటీ-600 షూటర్ విత్ ఓఐఎస్, 8-మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ యాంగిల్ లెన్స్, 2 మెగా పిక్సెల్ మాక్రో సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా ఉంటుంది. 67 వాట్ల సూపర్ వూక్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుందీ ఫోన్.

## కోల్ గ్యాసిఫికేషన్ ప్లాంట్లు

**హైదరాబాద్ :** బొగ్గు వెలికితీతకు బదులుగా భూగర్భంలోనే బొగ్గు నుంచి సిన్‌గ్యాస్‌ను ఉత్పత్తిచేసే ప్లాంట్లు త్వరలోనే రాష్ట్రంలో ఏర్పాటు కాబోతున్నాయి. కోల్ గ్యాసిఫికేషన్ ప్లాంట్లుగా పిలిచే వీటి ఏర్పాటుకు రాష్ట్రంలోని పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ఈ ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ శుక్రవారం ఇక్కడి ఓ హోటల్లో ఇండస్ట్రీ వర్గాలతో సమావేశమైంది. 53 సంస్థలు హాజరవగా, 40 కంపెనీలు ప్లాంట్లపట్ల ఆసక్తి చూపించాయి. ఈ సమావేశం అనంతరం కేంద్ర బొగ్గుశాఖ కార్యదర్శి అమృత్ లాల్ మీనా మీడియాతో మాట్లాడారు. రూ.8,500 కోట్ల పెట్టుబడి రాయితీలు ఇస్తున్నామని, మరిన్ని వసతులూ కల్పిస్తామన్నారు. కేంద్ర బొగ్గు శాఖ అదనపు కార్యదర్శి రూపేందర్ బ్రార్, సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరామ్ తదితరులు ఈ సమా వేశంలో పా ల్గొన్నారు.గ్యాసిఫికేషన్ అంటే..బొగ్గు, లిగ్నైట్‌లను వెలికితీసి అధిక ఉష్ణోగ్రత వద్ద మండిస్తే పొగ, కాలుష్యం వెలువడుతుంది. ఇది వాతా వరణానికి హానిచేస్తుంది. దీనికి బదులుగా భూగర్భంలోనే బొగ్గు, లిగ్నైట్ ఖనిజాలను రసాయన చర్యల ద్వారా మండించి మీథేన్ వంటి గ్యాస్‌లను ఉత్పత్తి చేస్తారు. బొగ్గుపై కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్ గ్యాస్‌లను పంపించడం వల్ల గ్యాస్ ఉత్పత్తి అవుతుంది. ఇదే సిన్‌గ్యాస్. దీన్నే కోల్ గ్యాసిఫికేషన్ అంటారు.



సింగరేణి కొత్త గనులకు సహకరిస్తాం..సింగరేణి పనితీరు సంతృప్తికరంగా ఉందని, కొత్త గనులకు పూర్తిగా సహ కరిస్తామని అమ్రిత్ లాల్ మీనా ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సింగరేణి భవన్‌లో ఆయన సంస్థ సీఎండీ ఎన్ బలరామ్, డైరెక్టర్లతో సమీక్షించారు. సంస్థ పనితీ రు, భవి ష్యత్తు ప్రణాళికలను బలరామ్ వివరించారు. సింగరేణి ప్రాంతంలోని మూడు బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని కోరారు. దీంతోపాటు కొత్త గనులకు త్వ రగా అనుమతులివ్వాలన్నారు. ఇక సంస్థ చేపట్టిన సోలార్, థర్మల్ ప్రాజెక్టుల పని తీరును అడిగి తెలుసుకోవడమే కాకుండా థర్మల్, సోలార్, జియో థర్మల్, ఓబీ నుంచి ఇసుక ఉత్పత్తి, కమర్షియల్ ఇసుక తయారీ తదితర ప్రాజెక్టుల పనితీరునూ మీనా కొనియాడారు.

## ఫారెక్స్ రిజర్వులు డౌన్ గత

### కొన్ని వారాలుగా పెరుగుతూ వచ్చిన విదేశీ మారకం నిల్వలు




**న్యూఢిల్లీ :** గత కొన్ని వారాలుగా పెరుగుతూ వచ్చిన విదేశీ మారకం నిల్వలు ఒక్కసారిగా కరిగిపోయాయి. విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ కరిగిపోవడంతో గత వారాంతానికిగాను రిజర్వులు 5.24 బిలియన్ డాలర్లు తరిగిపోయి 617.23 బిలియన్ డాలర్లకు దిగాయి. ఈ విషయాన్ని రిజర్వు బ్యాంక్ తాజాగా వెల్లడించింది.అంతక్రితం వారంలో రిజర్వులు 622.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. గతవారంలో విదేశీ కరెన్సీ రూపంలో ఉన్న ఆస్తుల విలువ 4.81 బిలియన్ డాలర్లు తరిగి 546.52 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో యూరో, పౌండ్, యెన్ కరెన్సీలు తీవ్ర ఆటుపోటులకు గురికావడంతో ఫారెక్స్ రిజర్వులు తగ్గడానికి ప్రధాన కారణమని తెలిపింది. అక్టోబర్ 2021లో ఫారెక్స్ రిజర్వులు రికార్డు స్థాయి 645 బిలియన్ డాలర్లకు చేరుకున్న విషయం తెలిసిందే.

## ఈ నెల 22న భారత్ మార్కెట్లోకి

### ఐక్యూ నియో9 ప్రో.. ఇవీ డిటైల్స్..!

**న్యూఢిల్లీ :** ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఐక్యూ తన ఐక్యూ నియో 9 ప్రో ఫోన్‌ను ఈ నెల 22న భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. ఈ ఫోన్ క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8 జెన్ 2 ప్రాసెసర్ తో వస్తున్నది. 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్ 920 నైట్ విజన్ కెమెరా, 8-మెగా పిక్సెల్ వైడ్ యాంగిల్ కెమెరాతో కూడిన డ్యుయల్ రేర్ కెమెరా సెటప్ కలిగి ఉంటుంది.ఇవీ ఐక్యూ నియో 9 ప్రో స్పెషిఫికేషన్స్..



144 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.78 అంగుళాల అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. 3000 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ ఉంటుంది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50-మెగా పిక్సెల్ ఆల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా ఉంటుంది. ఈ ఫోన్ రెండు వేరియంట్లు %--% 8జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ, 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్లలో లభిస్తుంది.120 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5160 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. 5జీ, 4జీ, 3జీ, 2జీ, వై-ఫై, జీపీఎస్, ఎన్ఎఫ్‌సీ, బ్లూటూత్, యూఎస్బీ టైప్ సీ చార్జింగ్ పోర్ట్, ఆడియో జాక్ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ ధర రూ.34,999 నుంచి ప్రారంభం అవుతుందని సమాచారం.

## తెలంగాణలో 12 మంది అడిషనల్ ఎస్పీల బదిలీ




**హైదరాబాద్ :**తెలంగాణ పోలీసు శాఖలో బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీగా డీఎస్పీలు, ఏఎస్పీలను బదిలీ చేసిన రాష్ట్ర ప్రభు త్వం తాజాగా మరో 12 మంది అడిషనల్ ఎస్పీలకు స్థానచలనం కలిగించింది. ఈ మేరకు డీజీపీ రవిగుప్తా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఉత్తర్వుల ప్రకారం.. నిజామాబాద్ అడిషనల్ డీసీపీగా ఎస్ రమేశ్, ఆదిలాబాద్ అడిషనల్ ఎస్పీగా సురేందర్ రావు, హైదరాబాద్ ట్రాఫిక్-3 అడిషనల్ డీసీపీగా రామారావు, సైబరాబాద్ క్రైమ్ అడిషనల్ శ్రీనివాసులు, నియమితులయ్యారు.

## ఆటో స్టాండ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి ట్రాఫిక్ ఎస్ఐ మధుప్రసాద్



**భద్రాచలం: ఫిబ్రవరి, 17**
భద్రాచలం పట్టణంలో ఉన్న 15 ఆటో యూనియన్ల నాయకులతో శనివారం ట్రాఫిక్ ఎస్ఐ మధుప్రసాద్ సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో స్టాండ్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. అటో డ్రైవర్లు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ఆనంతరం ట్రాఫిక్ నిబంధనల పై అటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. వాహనాలను ఎక్కడ పడితే అక్కడ నిలిపి ఇతరులకు అంతరాయం కలిగించ వద్దన్నారు. ప్రతిఒక్కరూ సత్ప్రవర్తన కలిగి ప్రజలతో కలుపుగోలుగా వ్యవహరించాలన్నారు. అదే విధంగా లైసెన్సులు లేకుండా ఆటోలు నడిపితే కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ లు, సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## నెక్కొండ లో ప్రజానాట్యమండలి శిక్షణ శిబిరాలు



**వరంగల్ న్యూస్:** శనివారం నెక్కొండ లో ప్రజానాట్య మండలి శిక్షణ శిబిరాలు ప్రారం భించడం జరిగింది. ఈ సందర్భ ంగా ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా నిర్మాణ బాధ్యుడు గన్నారపు రమేష్ హాజరై ప్రజానాట్యమండలి జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ.. కళకోసం కాదు కళప్రజల కోసం అని నమ్మి ఎంతోమంది ప్రజా కళాకారులు క్రొవర్తిలా కరిగిపోతూ.. సమాజానికి వెలుగునిస్తూ. వారు మాత్రము చాలీచాలని జీవితాలతో బ్రతుకులు ఎల్ల దీస్తున్నారు. సమాజానికి కళలు జీవితంలో అంతర్భాగమేనని అంతరించిపోతున్న ప్రజా కళలను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. పల్లె సుద్దులు, గొల్ల సుద్దులు, ఉగ్గు కథ, బుర్రకథ, పద్య నాటకాలు అంతరించి పోతున్న తరుణంలో కళాకారులను వెలికి తీసి అభ్యుదయ భావాలు గల దేశభక్తి ఇమిడించి దుష్ప్రవర్తన వైపు వెళ్లకుండా యువతను మంచి మార్గంలో నడిపించే ఉద్దేశంతో ఈ శిక్షణ శిబిరాలు ఉపయోగపడుతుందని అన్నారు. సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి కందీక చెన్నకేశవులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత కళలు అంతరించిపోతున్న నేపథ్యంలో కళలను వారికి అణువ హించ్చి బ్రాహ్మణీయ బావజాలం వైపు వెళ్ళనీయకుండా యువతను పోరాటాల వైపు మళ్ళించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ శిబిరము ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా అధ్యక్షుడు దామెర కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రాంపల్లి నరేష్, జిల్లా కళాకారులు ఏ సుమలత, మైదం యాకయ్య, నీరేటి రజిత, ఎండి ఫయాజ్, సింగం వెంకటలక్ష్మి, గబ్బెట ఎల్లయ్య, పేరం ఎల్లమ్మ, సావిత్ర, కనుకుల లక్ష్మి, రేణుక, మనుబోతుల ఉప్పలయ్య, భోగి వెంకన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి ని కలిసిన "ఎన్నారై చింత ప్రవీణ్ కుమార్ ఐఓసీ యుఎస్ఎ మెంబర్"

- గాంధీభవన్ లో దీపా దాస్ మున్షి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన
- చింత ప్రవీణ్ కుమార్ "ఎన్నారై ఐఓసి యూఎస్ఏ మెంబర్"



**వరంగల్ న్యూస్:** శనివారం హైదరా బాద్ గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఐఓసీ యూఎస్ఏ మెంబర్ చింత ప్రవీణ్ కుమార్ "ఎన్నారై" అనంతరం చింత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి తో వరంగల్ పార్లమెంట్ టికెట్ కోసం ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు వివరించడం జరిగిందని అన్నారు. అందుకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి చింత ప్రవీణ్ కుమార్ ఎన్నారై టికెట్ హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ నెల 19న సోమవారం రాహుల్ గాంధీ ని లక్నో లో కలవడానికి సమయం ఇచ్చారని, వరంగల్ పార్లమెంట్ లో అభివృద్ధిని అడ్డుకునేలా ఎన్నెన్ని అవకతవకలు ఉన్నాయో రాహుల్ గాంధీ కి వివరించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీలో ఉంటానని తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నుండి యువతరం ఆదరించి గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో చింత ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్యాదే నవీన్, కన్నాల రవికుమార్, హనుమకొండ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు

**వరంగల్ న్యూస్ :** 14 డివిజన్ ఏనుమాముల ఆసియా ఖండంలోనే రెండవ స్థానంలో నిలిచిన వ్యవసాయ మార్కెట్ ముందు తెలంగాణ రథసారథి, యోధుడు.గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ లో నిర్వహించిన పుట్టినరోజువేడుకల్లో పాల్గొన్న ఖాజీపేట దర్గా పాక్స్ మాజీ చైర్మన్ ఊకంటి. వనం రెడ్డి.తెలంగాణ స్వాప్నికుడు స్వరాష్ట్ర సాధకుడు సుపరిపాలకుడు బి అర్ ఎస్ పార్టీ అధినేత కెసిఆర్, 70 వ జన్మదిన పురస్కరించుకొని 14 వ డివిజన్ మైనా రిటీ అధ్యక్షులు సయ్యద్ .అఫ్జల్ అధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో బిఅర్ఎస్ పార్టీ14వ డివిజన్ అధ్యక్షులు ముదుసు.నరసింహ, వరంగల్ జిల్లా నాయకులు గంద్రతి.భాస్కర్ , సుందరయ్య నగర్ అధ్యక్షులు జంగం.రాజు గారు పాల్గొని కేక్ కట్ చేసి ,పండ్లు పంపిణీ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ...దశాబ్దాల సంకెళ్లు తెంచి,తెచ్చిన తెలంగాణను ప్రగతి బాటలుగా పరచి మైలురాళ్ళు దాటించి దేశమంతా తలెత్తి చూసేలా తీర్చిదిద్దిన దార్శనికుడు, కేసిఆర్. పోరాటంలో తన శక్తిని ధారపోసి ప్రాణాలనే పణంగా పెట్టిన కేసిఆర్.



నేడు 70 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యలతో ఉండాలని ఆకాంక్షించారు. అధ్యక్షులు సయ్యద్ .అఫ్జల్ గారి అధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో బిఅర్ఎస్ పార్టీ14వ డివిజన్ అధ్యక్షులు ముదుసు.నరసింహ, వరంగల్ జిల్లా నాయకులు గంద్రతి.భాస్కర్ , సుందరయ్య నగర్ అధ్యక్షులు జంగం.రాజు గారు పాల్గొని కేక్ కట్ చేసి ,పండ్లు పంపిణీ చేసి కేసిఆర్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు... నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు...

## సమ్మక్క సారలమ్మ జాతర మేడారంలో దర్శించుకున్న చైర్మన్ కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంటున్న డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్







**మేడారం న్యూస్**
శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారంలో దర్శించుకున్న డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రజలు దేశ ప్రజలు ప్రతి ఒక్కరు హిందూ కుల బాంధవులు సమ్మక్క సారలమ్మను దర్శించుకుని శాంతియుత వాతావరణం లో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో భోగభాగ్యాలతో సిరిసంపదలతో ప్రతి ఒక్కరికి సమ్మక్క సారలమ్మ జాతర శుభాకాంక్షలు తెలియజేస్తూ కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు ప్రత్యేకంగా ప్రతి ఒక్కరికీ ఆ భగవంతుని ఆశీస్సులు సమ్మక్క సారలమ్మను దర్శించుకుని సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సదా మీ సేవలో డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్ కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉంటున్న సామ సిక్స్ టీవీ న్యూస్ ఛానల్ చైర్మన్ తెలంగాణ ఆల్ మీడియా ప్రెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తెలంగాణ చరిత్ర దినపత్రిక ఎడిటర్. ఇట్టి కార్యక్రమంలో రాకేష్ అశోక్ ఎడ్ల అనిల్ కిషన్ పటేల్ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు జై సమ్మక్క జై జై సమ్మక్క జై శారల్లమ్మ

## జిల్లాలో గుడుంబా నియంత్రణ పై చర్యలు శూన్యం

**పోలీస్ ఎస్ఐ ఓ. మురళి హయాంలో బూర్గంపహడ్ లో గుడుంబా తయారీ అమ్మకాలకు చెక్.**
**బూర్గంపహడ్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కి కుత వేటు దూరంలో గుడుంబా తయారీ, అమ్మకాలు.**
**భద్రాద్రి జిల్లాలో ఇసుక, మట్టి మాఫియా పై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులకు ధన్యవాదాలు. మరి**



ప్రజల ప్రాణాలను గాలిలో కలుపుతున్న హానికర గుడుంబాపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అని జిల్లాలోని గ్రామ గ్రామాల్లో చర్చలు సాగుతున్నాయి... అమోనియా, బ్యాక్టీరియా పొడితో తయారు అవుతున్న గుడుంబా సేవించి ఎందరో పేద ప్రజలు స్మశానవాటికలకు అంకితం అవుతున్నారు... పేద ప్రజల ఇళ్ళల్లో కుంపటి పెడుతు, ప్రతి రోజు గొడవలకు దిగుతున్న గుడుంబకు అలవాటు పడ్డవారు. ఒక్క బూర్గంపహడ్ మండల కేంద్రంలో ప్రతి రోజు వేల లీటర్ల గుడుంబా తయారు అయ్యి, పాల్వంచ, కొత్తగూడెంతో పాటు పలు మండలాలకు గుడుంబా సరఫరా అవుతుంది. అక్రమ ఇసుక పై ప్రత్యేక నిఘా పెట్టిన జిల్లా అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న గుడుంబా పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే ఎందరో పేద ప్రజల ప్రాణాలు పోయాయి.. ఎందరో ప్రజల ఒంట్లో అవయవాలు దెబ్బ తిన్నాయి, కావున పేద ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి అని ప్రజలు కోరుతున్నారు. బూర్గంపహడ్ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ కి కుత వేటు దూరంలో గుడుంబా తయారీ, అమ్మకాలు జరుపుతూ వారి వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా కొనసాగిస్తూ... పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. జిల్లా ఎస్పీ ఇట్టి విషయం పై దృష్టి సారిస్తే ఈ బూర్గంపహడ్ గ్రామంలో గుడుంబా పై ఉక్కు పాధం మోపచ్చు అంటు పేద ప్రజలు కోరుతున్నారు. గత పోలీస్ ఎస్ఐ ఓ. మురళి హయాంలో బూర్గంపహడ్ లో గుడుంబా తయారీ అమ్మకాలకు చెక్ పెట్టారు. ఆయన బదిలీతో మళ్ళీ విచ్చలవిడిగా గుడుంబా తయారీ, అమ్మకాలు విపరీతం అయ్యాయి. అబ్కారీ అధికారులు మొక్కుబడి దాడులు చేసి దొరికిన వారికి స్టేషన్ బెయిల్ తో సరిపుచ్చడం, కొందరి పైనే బైండోవర్ లు చేయకపోవడంతో ఓహో ఇంతేగా అంటు గుడుంబా తయారీ అమ్మక దారుల్లో ఎటువంటి చలనం లేకుండా పోయింది. బైండవర్ లు చేసిన వారు సైతం దోరకక పోవడం గమనార్హం, కావున పోలీస్ అధికారులు దృష్టి సారించి పేద ప్రజలకు ప్రాణ బిక్ష పెట్టాలి అని వారు కోరుతున్నారు.

## దళిత బంధు పథకాన్ని కొనసాగించాలి

**గత ప్రభుత్వం ఎంపిక చేసిన అభ్యర్థులకు దళిత బంధు వర్తింప చేయాలి**



**జూలూరుపాడు మండలం**
గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్నికొనసాగించాలని, దళిత బంధు పథకానికి గత ప్రభుత్వం ఎంపిక చేసిన అభ్యర్థులకు దళిత బంధు పథకాన్ని వర్తింపచేయాలని అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలోవినతి పత్ర%శీ% అందజేశారు. ఈ కార్యక్రమంలో తంబర్ల నరసింహారావు. ఇడుపుల రాజు. పత్తిపాటి మహేష్. సంతపురాపు ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ర్యాంప్ ల పరిశీలన



**బూర్గంపహాడ్: ఫిబ్రవరి, 17**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహడ్ మండలంలోని తాళ్ళ గొమ్మూరు, రెడ్డిపాలేం,మోతే, సారపాకతో పాటు పలు గ్రామాల్లో ఉన్న ఇసుక ర్యాంప్ లను శనివారం పరిశీలించిన ఎమ్మార్వో ముజాహిద్ మండలంలో అక్రమ ఇసుక రవాణా కి చెక్ పెట్టే విధంగా సన్నాహాలు చేస్తున్నామని వారు తెలిపారు, మండలంలో ఎవరు అక్రమ ఇసుక, మట్టి రవాణా కి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. వారితో పాటు రెవెన్యూ ఆర్ఐలు నర్సింహరావు, ముత్తయ్య లు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఉన్న సైన్స్ ప్రతిభను గుర్తించేందుకు సైన్స్ టాలెంట్ టెస్ట్



**తానూర్ ఫిబ్రవరి17**
తానూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో మండలంలోని ఉన్నత పాఠశాలలకు చెందిన 8, 9వ,తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. మండల ప్రథమ స్థాయిలో ధనశ్రీ కేజీబీవీ,ద్వితీయ స్థాయిలో ఎస్.అఖిల ఎల్వి పాఠశాలలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారనీ ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తాలోడ్ సాయిబాబు మాట్లాడుతూ సైన్స్ టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థుల క్రియేటివిటీ బయటపడుతుందని విద్యార్థులకు ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై నైపుణ్యాన్ని వెలికి తీయడం లక్ష్యమన్నారు,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు,పాల్గొన్నారు.

## తానూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలన



**తానూర్ ఫిబ్రవరి17**
నిర్మల్ జిల్లా తానూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతికి సంబంధించిన అంతర్గత మూల్యాంకన మార్కులను పిజిహెచ్ఎం గీత మహాలింగి పోశెట్టి,నరేందర్ రావ్,తన టీం సభ్యులతో కలిసి శనివారం పరిశీలన చేశారు. విద్యార్థులకు సంబంధించిన ఫార్మేటివ్ అసెస్మెంట్,కు సంబంధించిన రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు,ప్రధాన ఉపాధ్యాయులకు తగు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు తాలోడ్ సాయిబాబు,ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న చైర్మన్ డాక్టర్ ఉప్పు రవీందర్ పటేల్



**కరీంనగర్ న్యూస్**
కరీంనగర్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈరోజు ఉదయం 9 గంటలకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆ తర్వాత కరీంనగర్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల శ్రీనివాస్ కరీంనగర్ పార్లమెంటు ఎంపీ కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్న అభ్యర్థి డాక్టర్. ఉప్పు రవీందర్ పటేల్ గారిని ఘనంగా సన్మానం చేసినారు అంజని ప్రసాద్ వెంకటరెడ్డి శ్రీకాంత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు

# టాలీవుడ్‌లో హీరోయిన్ల పరిస్థితి ఇదీ..

## తెలుగు ఇండస్ట్రీపై విషం కక్కిన రాధికా ఆప్టే..

టాలీవుడ్ సినిమాలపై ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా మంచి గిరాకీ ఉంది. తెలుగు ఇండస్ట్రీ నుంచి మంచి సినిమాలు వస్తాయని.. నటీనటులు, టెక్నీషియన్లు నిబద్ధతతో పనిచేస్తారని ఒక నమ్మకం ఉంది. దానికి తగ్గట్టుగానే బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్, పుష్ప వంటి సినిమాలు ఉండటంతో ఇప్పుడు అందరి చూపు టాలీవుడ్‌పైనే ఉంది. ఇలా తన ఖ్యాతిని అంతకంతకు పెంచుకుంటూ పోతున్న తెలుగు ఇండస్ట్రీపై రాధికా ఆప్టే విషం కక్కారు. టాలీవుడ్‌లో హీరోయిన్లను చాలా దారుణంగా చూస్తారని.. వాళ్లకు షూటింగ్స్ విషయంలో క్లారిటీ ఉండదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు రాధికా ఆప్టే గతంలోనే చేసినప్పటికీ.. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.రక్త చరిత్ర సినిమాతో టాలీవుడ్‌కి పరిచయమైన రాధికా ఆప్టే.. తెలుగుతో పాటు హిందీ, బెంగాలీ, మరాఠీ, తమిళం, మలయాళం సినిమాల్లో నటించింది. హాలీవుడ్‌లోనూ సత్తా చాటుతోంది. ఇన్ని భాషల్లో నటించినప్పటికీ తాను ఎక్కువగా ఇబ్బంది పడింది మాత్రం తెలుగు సినీ ఇండస్ట్రీలోనే అని రాధికా ఆప్టే ఓ ఇంటర్వ్యూలో పేర్కొంది. టాలీవుడ్‌లో మహిళల పాత్రలకు పెద్దగా ప్రాధాన్యత ఉండదని సంచలన వ్యాఖ్యలు చేసింది. సెట్స్‌లో హీరోయిన్‌ను మూడో వ్యక్తిగా మాత్రమే చూస్తారని విమర్శించింది. టాలీవుడ్‌లో పురుషాధిక్యం అధికంగా ఉంటుందని ఆరోపించింది. ఇక షూటింగ్స్ విషయంలోనూ టాలీవుడ్‌లో క్లారిటీ ఉండదని పేర్కొంది. ఇష్టానుసారంగా షూటింగ్‌లను రద్దు చేస్తారని..

ఒకవేళ షూటింగ్ క్యాన్సిల్ చేసినా కూ డా దానిపై కనీస సమాచారం ఇవ్వరని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విధమైన ఇబ్బందులు తనకు చాలాసార్లు ఎదురయ్యాయని అన్నారు. దీంతో ఆ ఇండస్ట్రీలో తన అవసరం అంతేనని గ్రహించి దూరంగా ఉన్నానని పేర్కొన్నారు.టాలీవుడ్ ఇండస్ట్రీని అందరూ పొగుడుతుంటే.. రాధికా ఆప్టే మాత్రం ఇలా విమర్శించడం ఇప్పుడు



సంచలనంగా మారింది. తెలుగు సినిమాలు పాన్ ఇం డియా రేంజ్‌లో సక్సెస్ సాధిస్తుండటంతో అక్కసుతోనే ఇలా విషం చిమ్ముతోందని నెటిజన్లు భావి స్తున్నారు. కాగా, రాధికా ఆప్టే తెలుగులో రక్త చరిత్ర, రక్త చరిత్ర 2, ధోనీ, లెజెండ్, లయన్ సినిమాల్లోనే నటించింది. వీటిలో బాలకృష్ణ సినిమాలు మినహా మిగిలినవి అన్నీ ద్విభాషా చిత్రాలు కావడం గమనార్హం.



# ‘ఓజీ’, ‘దేవర’లకు పోటీగా వస్తున్న ‘తండేల్’..

## తట్టుకుని నిలబడగలడా?

టాలీవుడ్ హీరో అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్. సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు ఎసెన్స్ ఆఫ్ తండేల్ అంటూ గ్లింప్స్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది. అయితే ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం విడుదల తేదీకి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ బయటకు వచ్చింది.ఈ మూవీని దసరా కానుకగా అక్టోబర్ 11న విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. అయితే ఇందులో ఏముంది అంటారా. దీనిలోనే ఉందండి అసలు మ్యాటర్. ఈ దసరాకు ఇప్పటికే టాలీవుడ్ నుంచి రెండు బడా సినిమాలు బుక్ అయ్యాయి. పవన్ కళ్యాణ్ హీరోగా వస్తున్న ఓజీ చిత్రం సెప్టెంబర్ 27 తేదీని బుక్ చేసుకోగా.. 13 రోజుల గ్యాప్‌లోనే ఎన్టీఆర్ దేవర (అక్టోబర్ 10)న విడుదల తేదీని అనౌన్స్ చేసింది. దీంతో తండేల్‌ను ఈ సినిమాల మధ్యలో తీసుకోస్తే.. నాగ చైతన్యకే ప్రమాదమని సినీ ప్రముఖులు హెచ్చరిస్తున్నారు. కాగా విడుదల తేదీపై చిత్రయూనిట్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.




# చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం..

## 19 ఏళ్లకే దంగల్ నటి మృతి

హిందీ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. బాలీవుడ్ స్టార్ అమీర్ ఖాన్ నటించిన ‘దంగల్’ చిత్రంలోని చిన్నారి బబితా కుమారి ఫోగట్ ) పాత్ర పోషించిన బాల నటి సుహానీ భట్నాగర్ తాజాగా కన్ను మూసింది. ప్రస్తుతం ఆమె వయసు 19 ఏళ్లు. అనారోగ్యం కారణంగా ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న సుహానీ ఆరోగ్యం క్షీణించి శనివారం ప్రాణాలు విడిచింది. ఈ విషయాన్ని అమీర్ ఖాన్ ప్రొడక్షన్ హౌస్



సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది.సుహానీకి ఇటీవలే రోడ్డు ప్రమాదంలో కాలు ఫ్యాక్చర్ అయినట్లు తెలుస్తోంది. ట్రీట్‌మెంట్‌లో భాగంగా వాడిన మందులు రియాక్షన్ వల్ల సైడ్‌ఎఫెక్ట్స్ వచ్చి అనారోగ్యం బారిన పడినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలోనే ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ ఇవాళ ప్రాణాలు కోల్పోయింది. ఫరీదాబాద్‌లోని సెక్టార్ 15 లోని అజ్రౌండా శ్మశాన వాటికలో సుహానీ నిర్వహించనున్నారు.

# యూత్ ని ఆకట్టుకునేలా ‘శ్రీరంగనీతులు’ ఫస్ట్ సింగిల్

యువతరం భావోద్వేగాలతో, సినిమాలోని పాత్రలతో తమను తాము ఐడెంటిఫై చేసుకునే కథలతో, సహజంగా సాగే మాటలు, మనసుకు హత్తుకునే సన్ని వేశాలతో వచ్చే సినిమాలు చాలా అరుదుగా వుంటాయి. సరిగ్గా అలాంటి సినిమానే శ్రీరంగనీతులు. టాలీవుడ్ యువ నటులు సుహాస్, కార్తీక్‌రత్నం, రుహానిశర్మ, విరాజ్ అశ్విన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాకు ప్రవీణ్‌కుమార్ వీఎస్‌ఎస్ దర్శకత్వం వహి స్తున్నాడు. రాధావి ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టీజర్ విడుదల చేయగా.. మంచి స్పందన లభించింది.ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ఫస్ట్ సింగిల్ వినరా వినరా చెబుతా వినరా ఈ కాలం శ్రీరంగ నీతులు అనే సాంగ్‌ను విడుదల చేశారు. ఇక ఈ సాంగ్ చూస్తే.. నేటి యువత ఎదుర్కొనే పరిస్థితుల ఆధారంగా సినిమా వస్తున్నట్లు తెలుస్తుంది. శ్రీమణి సాహిత్యం అందించిన ఈ పాటకు అజయ్ అరసాడ సంగీతాన్ని అందించారు. ఈ సినిమాపై దర్శకుడు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ఈతరం యువత వారి ఆలోచనలను, వారి ఎమోషన్స్‌ను ఏ




విధంగా వుంటు న్నాయి అనేది ఈ చిత్రంలో వుండే పాత్రల ద్వారా చూపిస్తున్నాం. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న చిత్రంలో సినిమాలో వుండే ఆసక్తికరమైన కథ, కథనాలను ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తూనే మనసుకు హత్తుకుంటాయి.

కొత్తదనంతో పాటు పూర్తి కమర్షియల్ అంశాలతో రూపొందించిన చిత్రమిది అన్నారు. నిర్మాత మాట్లాడుతూ నేటి యువత ఆలోచనలు, కుటుంబ బం ధాలు..ఎంటర్‌టైన్‌మెంట్ ఇలా అన్ని అంశాల కలయికతో దర ్శకుడు చిత్రాన్ని అందర్ని అలరించే విధంగా తెరకె క్కించాడు. తప్ప కుండా చిత్రం అందరి ఆదరణ పొందుతుందనే నమ్మకం వుంది. త్వరలోనే విడుదల తేదిని ప్రకటిస్తాం అన్నారు. ఈ చిత్రానికి డీఓపీ: టీజో టామీ, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, అజయ్ అరసాడ, ఎడిటింగ్: శశాంక్ ఉప్పటూరి.

# సిద్ధి వినాయక ఆలయంలో రకుల్ జాకీ భగ్నానీ పూజలు



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ నటుడు జాకీ భగ్నానీ రకుల్ ఈ నెల 21న గోవాలో పెళ్లి చేసుకోబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా కాబోయే ఈ కొత్త జంట ముంబైలోని ప్రముఖ సిద్ధి వినాయక ఆలయాన్ని సందర్శించారు. శనివారం మధ్యాహ్నం సమయంలో ఆలయానికి చేరుకున్న రకుల్ జాకీ భగ్నానీ జంట అక్కడ ప్రత్యేక పూజలు చేశారు.

పూజల అనంతరం ఆలయ అర్చకులు ఈ జంటను సత్కరించిన తీర్థ ప్రసాదాలు అంద జేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఫొటోల్లో పింక్ కలర్ సల్వార్‌లో రకుల్, గ్రీన్ కలర్ కుర్తాలో జాకీ మెరిసిపోతూ కనిపించారు.

బాలీవుడ్ నటుడు, నిర్మాత జాకీ భగ్నానీతో తాను రిలేషన్‌లో ఉన్నానంటూ రకుల్ ప్రీత్ సింగ్ 2021లో ప్రకటించిన విషయం తెలిసిందే. కొంతకాలంగా ప్రేమలో ఉన్న వీరిద్దరూ.. ఫిబ్రవరి 21న ఒక్కటి కాబోతున్నారు. గోవాలోని ఓ ప్రైవేట్ రిసార్ట్‌లో కుటుంబసభ్యులు, స్నేహి తులు, సన్నిహితుల సమక్షంలో ఈ జంట వివా హం చేసుకోబోతోంది.

ఇక వీరి వివాహానికి సమ యం దగ్గరపడుతుండటంతో ఇరు కుటుంబాలు పెళ్లి పనులను కూడా మొదలు పెట్టేశారు. గురువారం రాత్రి ప్రీ వెడ్డింగ్ వేడుకలను కూడా నిర్వహించారు. ఈ వేడుకల్లో పలువురు తారలు పా ల్గొని సందడి చేశారు.ఇక రకుల్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం హిందీలో మేరీ పత్నీ కా రీమేక్‌లో నటిస్తోంది. ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది.

# ఓటీటీలోకి వచ్చేసిన ‘నా సామి రంగ’.. ఎక్కడ చూడొచ్చంటే.?




టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున నటించిన రీసెంట్ సూపర్ హిట్ చిత్రం నా సామి రంగ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. అల్లరి నరేశ్, రాజ్ తరుణ్ కీలక పాత్రలు పోషించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఇక చాలా రోజుల తర్వాత నాగార్జునకు హిట్ పడడంతో అక్కినేని ఫ్యాన్స్ అంతా సంబరాలు చేసుకున్నారు. అయితే థియేటర్‌లలో అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది.ప్రముఖ ఓటీటీ దిగ్గజం డిస్నీ హాట్‌స్టార్ వేదికగా ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ అఫీషియల్‌గా ప్రకటించింది. పవన్ కుమార్ సమర్పణలో తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ కథ అందించాడు. ఈ చిత్రానికి ఆస్కార్స్ విన్నింగ్ మ్యూజిక్ కంపోజర్ ఎంఎం కీరవాణి సంగీతం అందించారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి తెరకెక్కించారు.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 1960-80మధ్య కాలంలో గోదావరి, అంబాజీపేట నేపథ్యంలో సాగే కథ ఇది. కిష్టయ్య( నాగార్జున) అంజి (అల్లరి నరేష్) చిన్నప్పటి నుంచి మంచి స్నేహితులు. అన్నదమ్ముల్లానే వుంటారు. ఆ ఊర్లో వడ్డి వ్యాపారం చేసే వరదరాజులు( రావు రమేష్) కూతురు వరాలు( అషికా రంగనాథన్) కిష్టయ్య ప్రేమించుకుంటారు. అయితే అనుకోని ఓ ఘటన వాళ్ళ పెళ్ళికి అడ్డంకిగా మారుతుంది. మరి ఈ ఇద్దరి పెళ్లి జరిగిందా ? వీళ్ళ పెళ్లికి వున్న అడ్డంకి ఏమిటి? ఈ కథలో పెద్దయ్య( నాజర్) భాస్కర్ (తరుణ్ భాస్కర్) మంగ( మిర్నా మీనన్) కుమారి( రుక్సర్) పాత్రల ప్రాధాన్యత ఏమిటి ? కిష్టయ్య, అంజి పాత్రల ప్రయాణం ఏ తీరాలకు చేరింది? కిష్టయ్య ప్రేమకథకు మిగింపు దొరికిందా ? ఇవన్నీ తెరపై చూడాలి.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, **RNI Title Code: TELTEL12270**, Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com